నిష్పక్షపాత వార్తల నిలయం
# నేటిధాత్రి
CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

వరంగల్ గురువారం 26-08-2021 సంపుటి : 17 సంచిక : 122 పేజీలు : 10 రూ॥ 5.00


## 24 గంటల్లో 366 కొత్త కేసులు



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలంగాణలో గడిచిన 24 గంటల్లో 80,470 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 366 కొత్త కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన పాజిటివ్ కేసులు 6,56,098కు చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. 24 గంటల వ్యవధిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో ఇప్పటివరకు రాష్ట్రంలో మృతి చెందిన వారి సంఖ్య 3,864కి చేరింది. ఒక్కరోజు వ్యవధిలో 345 మంది కోలుకోవడం ద్వారా రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 6,45,939కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 6,295 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది.

## ఇక కరోన మనతోనే

### డబ్ల్యుహెచ్‌వో సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్



**డెస్క్,నేటిధాత్రి:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి ఓ మోస్తరు స్థాయిలో ఎప్పటికీ ఉండిపోయే వ్యాధి (ఎండెమిక్) దశలోకి మారుతున్నట్లు కనిపిస్తోందన్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ సైంటిస్టు డాక్టర్ సౌమ్య స్వామినాథన్. భారత్ జనాభా.. వారి రోగనిరోధక శక్తిలో వైవిధ్యాలను చూస్తే.. ప్రస్తుతమున్న కరోనా పరిస్థితుల్లాగే.. మరికొంతకాలం వివిధ ప్రాంతాల్లో కొనసాగే అవకాశముందన్నారు. ఇక సెప్టెంబర్ మధ్యనాటికి భారత్ బయోటెక్ తయారుచేసిన కోవాగ్జిన్ టీకాకు డబ్లుహెచ్‌వో 2లో..

# కేసీఆర్‌కు ఓటమి భయం

- భవిష్యత్తుపై తెరాసకు ఆశలు లేవు
- కేసీఆర్ పక్కన కూర్చోవడానికే సీనియర్లు భయపడ్తున్నరు
- భూములు అమ్మినా..కొన్నా పాల మల్లిగాడికి కమీషన్ ఇవ్వల్నా
- వరదసాయం 10 వేలే ఇయ్యలే...10 లక్షలిస్తడా...?
- తెరాసపార్టీకి 20 నెలల భయం పట్టుకుంది
- దత్తత గ్రామంలో హామీలు పూర్తిగా విస్మరించారు
- మూడు చింతలపల్లిలో దీక్ష ముగింపు సభలో పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



**మేడ్చల్,నేటిధాత్రి:** మూడుచింతలపల్లిలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దీక్ష ముగిసింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. సీఎం కేసీఆర్ మాటలు అబద్ధాల మూటలన్నారు. దత్తత గ్రామాలను దగా కేసీఆర్ చేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ దత్తత గ్రామాల్లో వాస్తవాలు తెలిపేందుకే దీక్ష చేపట్టినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. సీఎం కేసీఆర్ ఒక్క హామీనీ నెరవేర్చలేదని ఆరోపించారు. ఒక్క హామీ నెరవేర్చినా తన ముక్కు నేలకు రాస్తానని చెప్పానని. అయినా సీఎం కేసీఆర్ తనతో చర్చకు రాలేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూడు చింతలపల్లిలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సీఎం దత్తత గ్రామమైన మూడుచింతలపల్లిలో టీపీసీసీ 2లో..

## ఐఐటీ విద్యార్థినికి కేటీఆర్ ఆర్థిక సహాయం



**హైదరాబాద్,నేటిధాత్రి:** వరంగల్ జిల్లా హసన్‌పర్తికి చెందిన విద్యార్థిని మేకల అంజలి. రెండు సంవత్సరాల క్రితం ఐఐటీలో సీటు దక్కించుకుంది. అయితే కుటుంబ పేదరికం, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో తన చదువును కొనసాగించేందుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా మంత్రి కేటిఆర్‌ను కోరింది. మేకల అంజలి పేదరిక పరిస్థితులను తెలుసుకున్న మంత్రి తన వ్యక్తిగత హోదాలో గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఆమె ఫీజుల కు అవసరమైన నిధులను అందిస్తూ వస్తున్నారు. ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది, రానున్న సంవత్సరానికి సంబంధించిన ఐఐటీ ఫీజుల మొత్తాన్ని బుధవారం అంజలి కుటుంబానికి మంత్రి అందించారు. ఈ సందర్భంగా అంజలి చదువు, భవిష్యత్ ప్రణాళికల గురించి కేటీఆర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె తన చదువు దిగ్విజయంగా పూర్తి చేసుకొని జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కూతురు ఐఐటీ విద్యకు సంబంధించిన పూర్తి ఆర్థిక సహాయాన్ని అందించడం పట్ల అంజలి కుటుంబం మంత్రి కేటీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

- గత రెండు సంవత్సలుగా మంత్రి సహకారం
- అంజలి భవిష్యత్తు ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్న మంత్రి
- ఆర్థిక సహకారంతో విద్యార్థినికి చేయూత
- మంత్రి సహకారం పట్ల కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

## రేవంత్ రా తేల్చుకుందాం

- రేవంత్ ఒక కబ్జాకోరు...బ్లాక్‌మెయిలర్
- మూడు చింతలపల్లిలో సీఎం 62 కోట్లతో అభివృద్ధి
- మల్లారెడ్డి కళాశాలకు పార్లమెంటే క్లీన్‌చీట్ ఇచ్చింది
- రేవంత్ గెలిస్తే రాజకీయాల నుండి తప్పుకొంటా
- మీడియా సమావేశంలో మంత్రి మల్లారెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:** కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఓ చీడ పురుగని ఆయనను ఎన్ని తిట్టినా దండగేనని అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్ రెడ్డితో కలిసి తెలంగాణ భవన్ మంత్రి సీ మల్లారెడ్డి విలేకరులతో మాట్లాడారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తనపై పోటీ చేసి గెలవాలని సవాల్ చేశారు. మీడియా సమావేశంలో మంత్రి మాటాడుతూ ...నేనెవరి నుంచి భూములను లాక్కోలేదు. 2లో..

## కేంద్రమంత్రికి బెయిల్ మంజూరు



**డెస్క్,నేటిధాత్రి:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రేపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో అరెస్టు అయిన కేంద్ర మంత్రి 2లో..

## 'మా' ఎన్నికలకు వేళాయె



**హైదరాబాద్,నేటిధాత్రి:** తెలుగు సినీ పరిశ్రమ మాత్రమే కాదు, తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(మా) ఎన్నికల తేదీ ఖరారైంది. అక్టోబరు 10న ఎన్నికలు నిర్వహించనున్నట్లు 'మా' క్రమశిక్షణ సంఘం తెలిపింది. దీంతో ఇక అధ్యక్ష అభ్యర్థులు, వారి ప్యానెల్ సభ్యులు ప్రచారం ముమ్మరం చేయనున్నారు. మరి చివరి వరకూ ఎవరు పోటీలో ఉంటారు? ఎవరు విజయం సాధిస్తారు? అన్నదానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం అధ్యక్ష బరిలో ప్రకాష్ రాజ్, మంచు విష్ణు, సీవీఎల్ నరసింహారావు, జీవితా రాజశేఖర్ హేమలు ఉన్నారు. చివరి నిమిషంలో ఎవరైనా బరిలోకి దిగుతారా? లేక ఎవరినైనా ఏకగ్రీవం చేస్తారా? అన్నది ఉత్కంఠగా మారింది. మరోవైపు నటీనటుల సమస్యల పరిష్కారంతో పాటు, 2లో..

- ఖరారైన ఎన్నికల తేదీ
- అక్టోబర్ 10 ఎన్నిక నిర్వహణ
- మా ఎన్నికలపై మునుపెన్నడూ లేని ఆతృత
- ఇక ప్రచారానికి సిద్ధం కానున్న అభ్యర్థులు

## హుజురాబాద్‌లో ఇందిరా శోభన్ పాదయాత్ర



2లో..

- 27న ప్రారంభం కానున్న పాదయాత్ర
- ఉపాధి భరోసా యాత్రగా నామకరణం
- ఫీల్డ్ అసిస్టెంట్లకు మద్దతుగా యాత్ర
- కార్యచరణ ప్రకటించిన ఇందిరాశోభన్

## నా గెలుపుతో రాష్ట్ర రాజకీయల్లో పెను మార్పులు



కరీంనగర్ జిల్లా,జమ్మికుంట, నేటిధాత్రి : నేను రాజీనామా చేస్తేనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఇన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో అమలు చేస్తుందని. అదే ఉప ఎన్నికల్లో తను గెలిస్తే తెరాసలో పెను మార్పులు సంభవిస్తాయని మాజీ మంత్రి, భాజపా నేత ఈటల రాజేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన 2లో..




# ప్రాణాలు తీసినా చర్యలేవి..?

### వరంగల్ కేర్ హాస్పిటల్‌లో శిశువు మృతి

- వైద్యులు , సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా...?
- మంగళవారం రాత్రి నగరంలో ఘటన
- మరణించాక చికిత్స పేరుతో మరో హాస్పటల్‌కు..?
- పరిస్థితి చేజారడంతో పారిపోయిన డాక్టర్
- బాధితులకు న్యాయం మరిచి... .సెటిల్‌మెంట్ చేసేందుకు కొందరి ప్రయత్నం
- వైద్యశాఖ అధికారుల విచారణకు సహకరించని హాస్పిటల్ యాజమాన్యం
- చర్యలకు కీలకం కానున్న జిల్లా వైద్యశాఖ రిపోర్టు




**వరంగల్ జిల్లా ,నేటిధాత్రి:** కార్పోరేట్ దనదాహానికి 4 రోజుల క్రితమే పుట్టిన శిశువు మరణించింది. కార్పోరేట్ ఆసుపత్రులు వ్యవహరిస్తున్న తీరు పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమౌతున్నాయి. ప్రజల ప్రాణాలకంటే పైసలకే విలువనిస్తారనే చెడ్డ పేరును చెరిపేందుకు అనేక ప్రైవేటు ఆసుపత్రులు నిత్యం ప్రజలకు నాణ్యమైన వైద్య సౌకర్యాలు అందిస్తున్నప్పటికి ..ఇంకా ప్రాణాలకంటే పైసలకు విలువనిచ్చే ఆసుపత్రులు ఉన్నాయని కేర్ లాంటి ఆసుపత్రులు గుర్తు చేస్తూనే 2లో..

# కేసీఆర్‌కు ఓటమి భయం

మొదటిపేజి తరువాయి

ఆధ్వర్యంలో 48 గంటల దళిత, గిరిజన ఆత్మగౌరవ దీక్ష బుధవారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్‌కు తొలిసారి ఓటమి భయం పట్టుకుంది. ఓటమి భయంతోనే కేసీఆర్ హామీలు కరిపిస్తున్నారు. 20ఏళ్లు అధికారం అన్నప్పుడే కేసీఆర్‌కు ఓటమి ఖాయమైంది. తెరాస కార్యవర్గ భేటీ తర్వాత ఎవరూ మీడియా ముందుకు రాలేదు. కేసీఆర్ ఆవేదన చూసి కేటీఆర్ మీడియా సమావేశం పెట్టారు. నేను నిన్న రాత్రి బస చేసిన ఇల్లు ఇందిరమ్మ కాలానిది. మూడుచింతలపల్లిలో కేసీఆర్ హామీలు అమలు కాలేదు. దళితబంధు అందరికీ ఇవ్వాలనేదే మా డిమాండ్. దళితబంధుకు నిధుల కోసం ఏదైనా అమ్మేద్దాం. దళితబంధు కోసం సచివాలయం, అసెంబ్లీ అమ్ముదాం. జీహెచ్ఎంసీలో వరద బాధితులను కేసీఆర్ మోసం చేశారు. వరద బాధితులకు రూ.10వేలు ఇస్తామని ఇవ్వలేదు. రూ.10వేలే ఇవ్వలేదు.. రూ.10లక్షలు ఇస్తారా?" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు 20 ఏళ్ళు తెరాసదే అధికారం అన్నప్పుడే కేసీఆర్ తన ఓటమిని అంగీకరించినట్లు అన్నారు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. కేసీఆర్ కు 20నెలల భయం పట్టుకుందన్నారు. మొదటిసారి కేసీఆర్ లో భయం కనిపిస్తుందని.. అందుకే అంచనాలు లేని హామీలు ఇస్తున్నారన్నారు. మూడు చింతల పల్లి దీక్షలో మీడియాతో చిట్ చాట్ చేశారు రేవంత్ రెడ్డి. తెరాస కార్యవర్గ సమావేశం తర్వాత పార్టీలో సీనియర్లు ఎవరు బ్రీఫ్ చేయలేదని.. ఆఖరుకు కేసీఆర్ ఆవేదన చూసి కేటీఆర్ మీడియా సమావేశం పెట్టారన్నారు. భవిష్యత్‌లో పార్టీ సీనియర్ లీడర్లు కేసీఆర్ పక్కన కూర్చోడానికి భయపడతారన్నారు. కేసీఆర్ ఒంటరి వాడు అయ్యారని విమర్శించారు. మూడు చింతల పల్లి గ్రామానికి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. కేసీఆర్ ఫాంహౌస్ కోసం రోడ్డును మూడు చింతలపల్లిలో 6ఫీట్లు పెంచి వేశారన్నారు. అందరికీ దళితబంధు ఇవ్వాలన్నదే తమ డిమాండ్ అన్నారు. బడ్జెట్ సరిపోకపోతే సెక్రటరియేట్, అసెంబ్లీ అమ్ముదాం.. ఎక్కడ సంతకం పెట్టాలో చెప్పు పెడ్తామన్నారు రేవంత్. నేను దీక్ష చేపట్టి 24 గంటలయింది. పాల అమ్మేవాళ్లు రాలేదు. నీళ్లు అమ్మే వాళ్లు రాలేదు. భూములు కబ్జాలు చేసే వాళ్లు రాలేదు. జోకర్ మల్లన్న కూడా రాలే. ఈ భూమ్మీద జోకర్లను చూశాం. బోకర్లను చూశాం. కానీ పాల మల్లిగాడు సగం జోకర్.. సగం బ్రోకర్. వేదికలెక్కితే జోకర్‌లా మాట్లాడతారు. వేదిక దిగితే భూముల బ్రోకర్‌లాగా మాట్లాడుతారు. ఎవరు భూములు అమ్మినా.. కొనుగోలు చేసినా ఈ పాల మల్లిగాడికి కమీషన్ ఇవ్వాల్సిందేనని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హుజురాబాద్‌లో ఇందిరా శోభన్ పాదయాత్ర

మొదటిపేజి తరువాయి

**హైదరాబాద్ , నేటిధాత్రి:** వైఎస్ షర్మిల పార్టీకి రాజీనామా చేసిన ఇందిరా శోభన్.. బుధవారం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. త్వరలోనే తాను హుజురాబాద్ నియోజకవర్గంలో పాదయాత్ర చేయబోతున్నట్లు ప్రకటించారు. ఉపాధి కల్పనే ధ్యేయంగా 'ఉపాధి భరోసా యాత్ర' పేరుతో ఈనెల 27 నుంచి పాదయాత్ర చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతానికి నేను ఏ రాజకీయ పార్టీలో చేరడం లేదు. ఉద్యోగాలు కోల్పోయిన ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టాఫ్ నర్సులు, విద్యా వాలంటీర్లు, జూనియర్ లెక్చరర్ల సమస్యను హుజురాబాద్ వేదికగా లేవనెత్తబోతున్నాం. వారికి అండగా ఉండేందుకే ఉపాధి భరోసా యాత్ర చేస్తున్నాం. నియామకాలు చేపట్టకపోగా.. విధుల నుంచి తొలగించే హక్కు సీఎంకు ఎక్కడిది. ఇచ్చే వాడికి హక్కు ఉంటుంది. కేసీఆర్ ఉద్యోగాలే ఇవ్వలేదు.. అటువంటప్పుడు ఎలా తొలగిస్తారు. ఉద్యోగాల నుంచి 54 వేల మందిని తొలగించారు. పని చేసిన వారికి జీతాలు కూడా ఇవ్వలేదు. శ్రమ దోపిడీ, వెట్టిచాకిరి చేయించుకొని అర్థాంతరంగా వదిలేశారు. సమాన పనికి సమాన వేతనమని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలను అమలుచేయలేదు. నోటి కాడి ముద్ద లాక్కున్నారు. తెలంగాణ వచ్చాక కూడా ఆత్మహత్యలు జరగడం బాధాకరం. రైతులు, నిరుద్యోగులు వందల మంది చస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లను సైతం తొలగించారు. ఒకవైపు కోవిడ్ మరణాలు.. మరోవైపు నిరుద్యోగుల మరణాలు జరుగుతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగులకు కరోనా సమయంలో ఇస్తామన్న 2000 రూపాయలు, బియ్యం కూడా అందడం లేదు. గెస్ట్ లెక్చరర్లను కూడా విధులలోకి తీసుకోవడం లేదు. కేసీఆర్ కూతురికి ఉద్యోగం లేదని ఆవురావురుమని ఎమ్మెల్సీ ఇచ్చారు. వాళ్ళ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. హుజురాబాద్ ఎన్నిక కోసమే అభివృద్ధి పనులన్నీ అక్కడే చేస్తున్నారు. అందుకే ఈ సమస్యలన్నింటిపై 27న హుజురాబాద్ కు 'ఉపాధి భరోసా యాత్ర' పేరిట పాదయాత్రతో వస్తున్నాను. పదవులు నాకు ముఖ్యం కాదు. ప్రజా సమస్యలపై పోరాడటమే నా ధ్యేయం. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట ఆలయంలో పూజ అనంతరం యాత్ర ప్రారంభం అవుతుంది. రాజకీయ భవిష్యత్ పై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సీఎంకు ఏమాత్రం అయినా సోయి ఉందా? భూములు అమ్మి మరీ ఎన్నికలకు పోవడం సిగ్గుచేటు. సీఎం 4 లక్షల కోట్లు అప్పులు చేసి.. ఎవరికి మేలు చేశారో చెప్పాలి. కార్పొరేషన్ లోన్లు పెండింగ్ లోనే ఉన్నాయి. దళిత బంధు కాదు పేదల బంధు కావాలి. హుజురాబాద్ ఎన్నికల్లో మా పోరాట పటిమను చూపిస్తాం' అని ఆమె అన్నారు.

# నా గెలుపుతో రాష్ట్ర రాజకీయంలో పెను మార్పులు

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ, హుజూరాబాద్ లో టిఆర్ఎస్ గెలిచినంత మాత్రాన ఢిల్లీలో మార్పు రాదు, ఒడిపోతే మా ప్రభుత్వం పడిపోదు అని కేటీఆర్ అంటున్నారు. ఓటమిని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు. వాస్తవ పరిస్థితి తెలుసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. హుజూరాబాద్లో టిఆర్ఎస్ కి డిపోసిట్ రాదన్నారు. నిరుద్యోగుల ఉసురు కేసిఆర్ కి తగులుతుందన్నారు. నాతో మాట్లాడిన ప్రతి ఒక్కరిని బెదిరిస్తున్నారు. అలా అయితే ఈ గడ్డ మీద వేరే పార్టీ ఉండొద్దని చట్టం తీసుకురా అని కేసిఆర్ కి సవాల్ విసిరారు. గత మూడు నెలలుగా అన్ని రకాల చిల్లర పనులు చేసి కేసిఆర్ అబాసు పాలు అయ్యారన్నారు. దళితబంధు తీసుకువచ్చావు, 7 సంవత్సరాల తరువాత నేను అడిగిన తరువాత అంబేద్కర్ కి దండ వేశావు. జై భీమ్ అన్నావు. దళిత ఆఫీసర్ ను సిఎం ఆఫీసు లో పెట్టారు. నా రాజీనామా తరువాత హుజూరాబాద్ ప్రజలకు చాలా మేలు జరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రం అంతా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ గా లింబాద్రికి ఇవ్వడం, ఇంటలిజెన్స్ చీఫ్ ని కూడా మార్చి దళిత బిడ్డకు ఇవ్వడం సంతోషం అన్నారు. ఇన్ని చేసినా కూడా కేసిఆర్ మీద తెలంగాణ ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఇండియా టుడే సర్వేలో కేసిఆర్ కి క్రెడిబిలిటీ లేదు 84 శాతం తగ్గిపోయిందని తేల్చిందని చెప్పారు. హుజూరాబాద్ లో కూడా సర్వే చేసుకుంటే ఎన్ని ఇచ్చినా... ఓటు మాత్రం ఈటలకే వేస్తాము అని చెప్తున్నారట..నేను గెలుస్తున్న అని రిపోర్ట్ లు వచ్చాయి.. ఓడిపోతున్నాము అనే భయంతోనే నిన్న కేటీఆర్ ఆ స్టేట్మెంట్ ఇచ్చారని చెప్పారు. వాస్తవాన్ని తెలుసుకున్నందుకు సంతోషం. ఇంకా డిమాండ్ చేస్తున్నా.. ఎవరి జాగలో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టుకొనే అవకాశం ఇవ్వండి. దళిత బంధుతోపాటు అన్నీ కులాలలో ఉన్న పేదలకు పేదబంధు పథకం రాష్ట్రం అంతా అమలు చేయాలన్నారు. చింతమడకలో ప్రతి కుటుంబానికి 10 వేల రూపాయలు ఇచ్చినట్టు తెలంగాణ అంతా ఇవ్వాలన్నారు. సిఎం ఆఫీసులో బిసి, ఎస్టీ అధికారిని కూడా నియమించాలన్నారు. దేశంలో ఉన్న అందరూ ఇక్కడ జరుగుతున్న దాన్నీ చూసి అసహ్యించుకుంటున్నారన్నారు. పచ్చటి పల్లెల్లో చిచ్చు పెట్టొద్దన్నారు. తక్షణమే నీ..కృష్ట చర్యలు మానుకోవాలన్నారు. ఇటీవల జరిగిన సిఎం సభలో సిఎం గారు మాట్లాడుతున్నప్పుడు... మాట్లాడుకున్న ఇద్దరు మహిళలు మాట్లాడుకుంటే.. వారిని దొరకబట్టి సిఎం వారితో మాట్లాడారు అంటే సిఎం ఏ స్థాయికి దిగజారీ పోయారో అర్దం చేసుకొవాలన్నారు. సిఎం స్థాయి... నా బొమ్మ పెడితే చాలు గెలుస్తా అన్న దాని నుండి మండల స్థాయికి వస్తా.. అని చెప్పే దానికి వచ్చిందన్నారు. సిద్దిపేట మంత్రి ఇక్కడ అడ్డా పెట్టారు. అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. 20 సంవత్సరాలుగా ఇక్కడ మా నాయకులందరినీ కడుపులో పెట్టి చూసుకున్న.. వారు... ఆ పార్టీలో చేరినా తరువాత వీరి మీద నమ్మకం లేక సిద్దిపేట నుంచి నాయకులను దింపి వారితోనే ప్రచారం చేయించుకుంటున్నారు. డబ్బులు పంచిపెట్టుకుంటున్నారు. అంటే ఇలాంటి నీచపు బ్రతుకు బ్రతకాల్సిన అవసరం ఉందా మీకు అని ప్రశ్నించారు. నన్ను వదిలి పెట్టి వెళ్ళిన నాయకులందరూ ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల తరువాత మీ మొఖం చూసే దిక్కు ఉండదన్నారు. సిఎం ప్రతిష్ట దిగజారిన తరువాత.. తలకాయ కిందకు పెట్టి కాళ్ళు పైకి పెట్టిన మీకు భవిష్యత్తు లేదన్నారు. ఇప్పటికైనా మీరందరూ ఒకసారి ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి... మీ మీద నమ్మకం ఇక్కడి ప్రజలకు లేదన్నారు. మీరు ఎలాంటి సర్వేలు చేసుకున్న గెలుపు నాదే అన్నారు. వ్యాపారులు భయంతో నీకు ఓటు వేస్తా అంటున్నారు. వారి అంతరాత్మలో నేనే ఉన్న. ఆ ఓట్లు కూడా నాకే వేస్తారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడుతున్న మాటలు చూసయిన జ్ఞానోదయం అవ్వాలన్నారు. ప్రజలారా.. అన్నీ తీసుకోండి. రాజేందర్ ను గుర్తు పెట్టుకోండి. నాకు ఓటు వెయ్యండని చెప్పారు. ఈటల రాజేందర్ గెలిస్తే తెలంగాణ ఆత్మ గౌరవం పెరుగుతుందని ప్రజలందరూ అనుకుంటున్నారన్నారు. నా గెలుపు తరువాత తెలంగాణలో పెను మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నేను పేద ప్రజల గొంతుకవుతా.. స్వేచ్ఛ వస్తుంది. తెలంగాణలో కోల్పోయిన ప్రతిష్ట పెరుగుతుందన్నారు. టిఆర్ఎస్ వాళ్ళది దింపుడు కల్లం కాడ ఆశ. ఇంటెలిజెన్స్ అధికారి పాపిరెడ్డి ఆయన చొక్కా ఆయనే చింపుకొని మా మీద కేసు పెట్టాడని తెలిపారు. ప్రైవేట్ లెక్చరర్ లు మీటింగ్ పెట్టుకుంటా అంటే.. బెదిరించి రద్దు చేయించే నీచ స్థితికి టిఆర్ఎస్ దిగజారిందని ఆవేదవ్యక్తం చేశారు. ఈ గడ్డ మీద వేరే పార్టీ ఉండొద్దని చట్టం తీసుకురా.. నిరుద్యోగుల ఉసురు కేసిఆర్ కి తగులుతుందని వాళ్ళే అంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, బొడిగె శోభ, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ తుల ఉమ, భాజపా నాయకులు ఎర్రబెల్లి సంపత్ రావు,జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, బైరి సత్యనారాయణ, పల్లపు రవి తదతరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసినా చర్యలేవి..?

మొదటిపేజి తరువాయి

ఉన్నాయి. వరంగల్ నగరంలో మగళవారం రాత్రి జరిగిన ఘటన జిల్లాలో తీవ్ర విమర్శలకు కారణమౌతున్నది. పసి ప్రాణాలనే తేడా లేకుండా కనీస మానవత్వాన్ని మరిచి వైద్యం పేరుతో డబ్బులు లాగేందుకు తల్లిదండ్రులను భయబ్రాంతులకు గురి చేసి కేర్ ఆసుపత్రి నిర్వాహకుడు చేసిన ధన ప్రణాళికకు పసిప్రాణం బలైంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన మామునూరి రవళి అనే మహిళ ఈ నెల 20 వ తేదిన వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో జరిగిన ఆపరేషన్ వలన ఆమే నాలుగు రోజులు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యుల సమక్షంలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో హాస్పటల్‌కి సందర్శనకు వచ్చిన డాక్టర్ లక్ష్మినారాయణ రవళి జన్మనిచ్చిన పాపకు ఆరోగ్యం బాగానే ఉందని చెప్పినట్లు శిశువు తండ్రి శ్రావణ్ తెలిపారు. ఆరోగ్యం బాగానే ఉన్నప్పటికి ఆరోగ్య సమస్యలు. పరీక్షలు కావాలనుకుంటే నాకు ఆసుపత్రి ఉందని చెప్పి అక్కడకు రావాల్సిందింగా డాక్టర్ లక్ష్మినారాయణ ఆసుపత్రి విజిటింగ్ కార్డు ఇచ్చినట్లు తలిదండ్రులు చెప్పారు. ఈ నేపథ్యంలో 24వ తేది మంగళవారం ఓ ప్రైవేట్ నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత ఇంటికి వెళ్లే క్రమంలో వైద్యుడు లక్ష్మినారాయణకు చూపించి వెళదామని కేర్ ఆసుపత్రికి తీసుకు వచ్చారు. శిశువును పరీక్షించిన వైద్యుడు పాపాకు ఆరోగ్యం బాగోలేదని వైద్యం అవసరమని చెప్పి డబ్బులు ఖర్చు అవుతాయని సిద్ధంగా ఉన్నావా ... అని అడిగినట్లు శిశువు తండ్రి తెలిపారు. పాప కోరకు ఎంత ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని పాప ఆరోగ్యమే నాకు ముఖ్యమని చెప్పడంతో అదునుగా తీసుకున్న వైద్యులు హాడావిడిగా వైద్యం ప్రారంభించారు. ఏం చేస్తున్నారో కూడా తల్లిదండ్రులకు చెప్పకుండా చేస్తూ అర్హతలేని నర్సులను వైద్యంలో భాగస్వామ్యం చేయడంతో శిశువుకు ప్రాణపాయ పరిస్థితి వచ్చిందని అయినా తమకు చెప్పకుండా వైద్యం అందించి పాప పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పి స్వయంగా డాక్టర్ లక్ష్మినారయణే మరో ఆసుపత్రికి తీసుకెళ్ళారని వారిని వెంబడిస్తూ మరో ఆసుపత్రికి చేరుకునే సరికి పాప చనిపోయిందని వైద్యులు తెల్చినట్లు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం డబ్బు కోరకు తమ బిడ్డ ప్రాణాలు తీసిన వైద్యుడు లక్ష్మినారాయణను , ఆయన నిర్వహిస్తున్న ఆసుపత్రిపై చర్యలు తీసుకోని మరోకరికి ఈ విధంగా జరగకుండా ఉండాలంటే ఆసుపత్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## వైద్యశాఖ అధికారుల విచారణకు సహకరించని హాస్పిటల్ యాజమాన్యం

ఘటనపై జిల్లా వైద్యాధికారి డి మధుసూధన్ ఆదేశాల మేరకు డిప్యూటి డిఎంహెచ్‌వో విచారణకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. విచారణలో భాగంగా ఆసుపత్రిని సందర్శించి ఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. అధే విధంగా ఆసుపత్రికి సంబంధించిన కే షీట్ సమా వైద్యానికి సంబంధించిన వివరాలను ఆసుపత్రి యాజమాన్యం అందించలేదని అధికారులు తెలిపారు. ఆసుపత్రి నిర్వాహకుడిగా ఉన్న లక్ష్మినారాయణ ఘటన జరిగిన సమయం నుండి అందుబాటులోకి లేకుండా పోయారు .దాంతో మరిన్ని వివరాల సేకరణకు అధికారులు మరోమారు విచారణ చేయనున్నట్లు పెర్కోన్నారు.

# కేంద్రమంత్రికి బెయిల్ మంజూరు

మొదటిపేజి తరువాయి

నారాయణ్ రాణెకు బెయిల్ మంజూరు అయింది. రాయ్‌గఢ్‌లోని మహద్ మెజిస్ట్రేట్ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. రాజకీయ ప్రేరేపిత ఆరోపణలతో పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే అరెస్టు చేశారని కోర్టులో నారాయణ్ రాణె తరఫు న్యాయవాదులు వాదించారు. ఆయన ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. దీంతో ఆయనకు బెయిల్ లభించింది. జన ఆశీర్వాద యాత్రలో భాగంగా సోమవారం నారాయణ్ రాణె రాయ్‌గఢ్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంకు స్వాతంత్ర్యం వచ్చి ఎన్నేళ్లయిందో కూడా తెలియదని, అలాంటి వ్యక్తి చెంప పగలగొట్టాలని ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీశాయి. దీంతో ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రత్నగిరి పర్యటనలో ఉన్న ఆయనను పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. దీంతో ఆయన ఆరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తనపై ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు న్యాయస్థానం అంగీకరించలేదు.

# 'మా' ఎన్నికలకు వేళాయే

మొదటిపేజి తరువాయి

'మా' నూతన భవనం ప్రధాన అజెండాగా ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల ఆన్‌లైన్ వేదికగా 'మా' సర్వసభ్య సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. మా కార్యవర్గ ఎన్నికల నిర్వహణ అంశంపై ఈ సందర్భంగా ప్రధానంగా చర్చ జరిగింది. క్రమశిక్షణ కమిటీ ఎలా చెబితే అలా చేస్తామని ప్రస్తుత 'మా' అధ్యక్షుడు నరేష్ కూడా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. 'మా' నిబంధనల ప్రకారం 21 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని సినీ నటుడు, 'మా' అధ్యక్ష అభ్యర్థి ప్రకాష్‌రాజ్ సూచించారు. అంటే సెప్టెంబరు 12వ తేదీన నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుత కరోనా పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధత అవసరమని అందుకు సమయం కావాలని క్రమశిక్షణ కమిటీ అభిప్రాయపడింది. సెప్టెంబరు రెండో వారం నుంచి అక్టోబరు రెండో వారం మధ్యలో ఏ తేదీ అనువుగా ఉంటే అప్పుడు నిర్వహిస్తామని తెలిపింది. ఇందులో భాగంగా అక్టోబరు 10వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని 'మా' క్రమశిక్షణ కమిటీ నిర్ణయానికి వచ్చింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రస్తుత 'మా' అధ్యక్షుడు నరేష్ వెల్లడించనున్నారు.

# రేవంత్ రా తేల్చుకుందాం

మొదటిపేజి తరువాయి

రాజకీయాల్లోకి రాకముందే భూములు కొనుగోలు చేశా. రేవంత్ రెడ్డి ఓ దొంగ.. కబ్జాకోరు. మూడు చింతలపల్లిలో రూ. 62 కోట్లతో సీఎం కేసీఆర్ అన్ని రకాల అభివృద్ధి పనులు చేశారు. మూడు చింతలపల్లిని మండలంగా ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వమే. మూడు చింతలపల్లిలో సమస్యలు లేవు కాబట్టే రేవంత్‌ను రావొద్దు అని అక్కడి ప్రజలు ప్లకార్డులు చూపించారు. మూడు చింతలపల్లిలో జరిగిన అభివృద్ధి కొడంగల్‌లో జరిగిందా.? రేవంత్ రెడ్డి చెప్పాలి. మల్లారెడ్డి ఎపుడూ బ్రోకర్ దందా చేయలేదు. లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నా. బ్రోకరిజం చేసి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు అయ్యాడు. మల్లారెడ్డి కళాశాలకు పార్లమెంటే క్లీన్ చీట్ ఇచ్చింది. నేను కబ్జా చేసినట్లు రేవంత్ నిరూపించాలి!. రేవంత్ రెడ్డి అప్పుడే సీఎం అయినట్లు మొదటి సంతకాలంటూ వాగ్దానాలు చేస్తుండు. తెలంగాణలో అమలవుతున్నన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉంటే నా పదవికి రాజీనామా చేస్తా. కాంగ్రెస్ పార్టీ దివాళా తీసింది. గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏంటో రేవంత్ చెప్పాలి. రేవంత్ రెడ్డి మూడు చింతలపల్లి సభ పెట్టినందుకు దళితులు తిడుతున్నారు. రేవంత్ రెడ్డి ఖబడ్దార్ ఇక రేపటి నుంచి చూసుకుంటా!. భూములను నా జేబులో పెట్టుకోని తిరుగుతలె. ఆన్‌లైన్‌లో చూస్తే అసైన్డ్ ల్యాండా.? కాదా.! అనేది తెలుస్తుంది. కావాలంటే చూసుకో రేవంత్ రెడ్డి. ఇద్దరం రాజీనామా చేద్దాం. మళ్లీ నువ్వు గెలిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా' అని మంత్రి మల్లారెడ్డి అన్నారు.

# ఏడిఏ శ్రీనివాసరావు అవినీతిపై నిరసనగా గాడిదకు వినతిపత్రం

**నర్సంపేట, నేటిధాత్రి :** ఏడిఏ శ్రీనివాసరావు అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ వివిధ పార్టీలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ గత నెల రోజులుగా అనేక దఫాలుగా ఆందోళనలు చేపట్టీ నర్సంపేట ఆర్డిఓ, వ్యవసాయ శాఖ జెడిఏ, వరంగల్ జిల్లా కలెక్టర్ గార్లకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికార యంత్రాంగం ప్రభుత్వం స్పందించక పోవడంతో అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో గాడిదకు వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పైడి, జిల్లా నాయకులు రామచందర్, ఏఐకెఎమ్ఎస్ నాయకులు పాణి, రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, గట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభివృద్ధిని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్డిఎల్సి ఇ జాఫర్ నిజాం సెమినార్ హాల్లో బిపి మండల్ జయంతి జరిగింది. బిపి మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేయకుండా బలహీనవర్గాల అభివృద్ధిని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి అని కేయూ విశ్రాంత ఆచార్యులు బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ ప్రొఫెసర్ మురళీమనోహర్ అభిప్రాయపడ్డారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలోని జాఫర్ నిజాం సెమినార్ హాల్లో ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ మురళి మనోహర్ మాట్లాడుతూ బలహీనవర్గాల సమగ్రాభివృద్ధికి మండల్ కమిషన్ 40 సిఫార్సులు చేస్తే రిజర్వేషన్ల అంశం తప్ప కేంద్రంలోని ఏ ఒక్క ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను పూర్తిగా అమలు చేయకపోవడం వలన వెనుకబడిన తరగతులు స్వాతంత్రం వచ్చిన 75 సంవత్సరాల తరువాత కూడా అభివృద్ధి చెందే లేకపోయినా ఆయన అభిప్రాయపడ్డారు. మండల్ చెప్పినట్లు బీసీలు అభివృద్ధి చెందాలంటే వెనకబడిన వర్గాల మెదళ్ళలో యుద్ధం జరగాలని అభిప్రాయపడ్డారు. ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ 2015 లో టైమ్స్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారంగా కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో ఇతర వెనుకబడిన తరగతులకు 12 శాతం కూడా రిజర్వేషన్లు అమలు కావడం లేదని అభిప్రాయపడ్డారు. జనాభా లెక్కల సేకరణలో కులగణన చేపట్టటం అంతవరకు బలహీన వర్గాల అభివృద్ధి ప్రశ్నార్థకం అవుతుంది కాబట్టి ప్రస్తుత జనాభా లెక్కల సేకరణలో కుల గణన కూడా చేపట్టాలని డిమాండ్ చేసినారు. 1931 తరువాత దేశంలో జనాభా లెక్కలలో వెనకబడిన వర్గాల కులగణన చేయకపోవడం వలన వెనుకబడిన తరగతులకు తీవ్ర అన్యాయం జరిగిందని అభిప్రాయపడ్డారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ స్వర్ణలత మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం జాతీయ బీసీ కమిషన్ కి రాజ్యాంగబద్ధ హెూదా, మంత్రివర్గంలో వెనుకబడిన తరగతులకి ప్రాధాన్యత ఇచ్చినప్పటికీ అనేక ఓబీసీ సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపటం లేదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ శేషు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి సంక్షేమం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. బీసీల అభివృద్ధికి కట్టుబడి పనిచేయని ప్రభుత్వాలకు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు, వరంగల్ నగరంలో మరలా వచ్చే జయంతి నాటికి మండల్ విగ్రహం ఏర్పాటుకు కార్పొరేషన్ అనుమతి ఇవ్వాలని సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ నాగేంద్రబాబు, అంజన్ రావు, రాజమౌళి, సురేందర్, కుమారస్వామి, కిరణ్ దాసు సురేష్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగయ్య, రాజు, డాక్టర్ ఉమా శంకర్, డాక్టర్ శ్రీధర్ కుమార్, పెండ్లి అశోక్ బాబు, డాక్టర్ యశ్వంత్ యాదవ్, వినయ్, క్రాంతి, రాజు, అరుణ్, సదానందం ప్రవీణ్ జనార్దన్ గౌడ్, పిట్టల శ్రీనివాస్, జనపతి కుమారస్వామి ఎర్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డ్రైవర్ల సంక్షేమమే లక్ష్యం : రాష్ట్ర అధ్యక్షుడు జహాంగీర్ అలీ

**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంక్షేమమే తమ సంఘం లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. జహంగీర్ ఆలీ ఒక ప్రకటనలో తెలిపారు .తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన ఎస్ .కిషన్ అసోసియేషన్ సంబంధించిన నిధులను దుర్వినియోగం చేశారని ఆయన పేర్కొన్నారు. దుర్వినియోగానికి పాల్పడిన కిషన్ ను జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు .ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ డ్రైవర్లుగా పనిచేస్తున్న రవి ,గోపాల్ సరోత్తమ్ రెడ్డి, భాస్కర్ లను ఇన్చార్జిలుగా నియమించినట్లు పేర్కొన్నారు. జంటనగరాల సికింద్రాబాద్ డ్రైవర్ల సంఘానికి తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వ డ్రైవర్ల సంక్షేమమే సికింద్రాబాద్ జంట నగరాల సంఘానికి



తమ సంఘంలోని డ్రైవర్లకు ఎటువంటి సంబంధం ఉండదని జహంగీర్ అలీ తెలిపారు.

# ఇక కరోన మనతోనే

మొదటిపేజి తరువాయి

ఆమోదం తెలిపే అవకాశముందన్నారు. అలాగే వచ్చే ఏడాది ఆఖరు నాటికి 70 శాతం పూర్తయితే.. కోవిడ్‌ను అధిగమించొచ్చని.. మళ్లీ సాధారణ పరిస్థితులు వస్తాయని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు థర్డ్ వేవ్ పై తల్లిదండ్రులకు ఆందోళన అవసరం లేదని సౌమ్య స్వామినాథన్ భరోసా ఇచ్చారు. ఒకవేళ పిల్లలకు కరోనా సోకినా తీవ్రత తక్కువగానే ఉంటుందని ఇటీవలి సీరో సర్వేలు, విదేశాల్లోని పరిస్థితులను చూస్తే అర్థమవుతోందన్నారు. పిల్లల్లో కరోనా మరణాల రేటు చాలా తక్కువన్నారు. అయినా కూడా పిల్లలకు మహమ్మారి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచించారు. థర్డ్ వేవ్ ఎప్పుడొస్తుందన్న దానిపై కూడా ఎలాంటి స్పష్టత లేదని చెప్పారు.

# భోధనేతర ఉద్యోగులకు పిఆర్సి జీవో విడుదల

**కేయూ క్యాంపస్ ,నేటిదాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బందికి పిఆర్సి జి ఓ 93 విడుదల చేశారు. దీని వలన తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న విశ్వవిద్యాలయం బోధనేతర సిబ్బంది అందరికీ జీతాలు పెరగనున్నాయి. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నిరు హరీష్ రావు సిద్దిపేటలో తుస్టియా కార్యవర్గ సభ్యులకు జి.ఓ ప్రతిని అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సెక్రటరీ జనరల్ యస్ అమృత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యన్.యెల్లయ్య, శివ శంకర్, ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ వి తిరుపతి, కాకతీయ విశ్వవిద్యాలయం నుండి కే యు యన్.జి.ఓ సంఘం వైస్ ప్రెసిడెంట్ యూనస్, సతీష్ బాబు, ప్రభాకర్, కృష్ణవేణి మరియు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అబ్దుల్ శుకూర్, సాంభ శివుడు, ప్రభాకర్, కోర్నల్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు

**కమలా పుర్(హన్మకొండ)నేటిధాత్రి :** పద్మశాలి కులస్తులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్, పరకాల ఎమ్మెల్యే, కమలాపూర్ మండల ఇన్చార్జి చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కమలాపూర్ కు చెందిన పద్మశాలి కులస్తులు బుధవారం ఆర్థిక మంత్రి హరీష్ రావును హుజూరాబాద్ సింగాపురంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమలాపూర్ లో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణానికి, మార్కండేయ దేవాలయ నిర్మాణానికి, మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు సమకూర్చాలని మంత్రిని కోరగా అందుకు మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపిస్తే అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బైరి దశరథం,నాయకులు బొప్ప శివశంకర్,జడల నర్సింహస్వామి,మెండు రమేష్,చేరాల రమేష్,బైరి శివానందం తదితరులు పాల్గొన్నారు.



నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

గురువారం 26-08-2021

# యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుడికి ఆర్థిక సహాయం

**కేయూ క్యాంపస్,నేటిధాత్రి:** కాకతీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగ కాంట్రాక్ట్ అధ్యాపకుడు డాక్టర్ మద్దిని రవికుమార్ (45) జూన్ 30 న కరోనాతో అకాల మరణం చెందారు. వారి కుటుంబానికి కాకతీయ విశ్వవిద్యాలయం కాంట్రాక్టు అధ్యాపకుల అసోసియేషన్ తరఫున లక్షా యాభై వేల రూపాయలను ఆర్థిక సహాయం చెక్కు రూపంలో బుధవారం వారి ఇంటి వద్ద కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా వర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోడ్ మాట్లాడుతూ అకాల మరణం పొందిన మరియు రిటైర్డ్ అయిన కాంట్రాక్ట్ టీచర్స్ కి 20 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని విశ్వవిద్యాలయ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ కరుణాకర్ రావు, డాక్టర్ రణధీర్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ టి నాగయ్య, రాజేశ్వరి ప్రధాన కార్యదర్శి అర్థి ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ చందూలాల్, డాక్టర్ మధుకర్, వెంకట్ మంద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు

- ప్రభుత్వ భూమి అక్రమ కట్టడాలు కూల్‌చేస్తే పోలాఎందుకు వెనుకడుగు.
- మూడువందల అక్రమ కట్టడాల తో మహా సామ్రాజ్యా స్థాపనకు అధిపతి ఎవరు...?
- అక్రమ కట్టడాలకు ఒక పిల్లర్‌కు పదివేలు తీసుకున్నారట.?
- అక్రమ కట్టడాలు ఏ కదా పంచాయతీ మీటర్ ఫామ్ ఎందుకు ఇస్తుంది..?
- ఎవరి దగ్గర నుండి డబ్బులు తీసుకోలేదు కట్టడాలు కూల్చేస్తారో అని అసత్య ప్రచారాలు చేస్తున్నారు
- పంచాయతీకి సంబంధం లేకుండానే ఇద్దు కట్టారు : పంచాయతీ సెక్రటరీ



**మహాదేవపూర్,నేటిధాత్రి:** ఎవడబ్బ సొమ్ము అది ఇష్టం వచ్చిన రీతిలో ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసుకోవడం కబ్జా చేసుకున్న ప్రభుత్వ భూమి లక్షల రూపాయలు విక్రయించి సొమ్ము చేసుకోవడం విక్రయించిన ఆ భూముల్లో విశాలమైన బహుళ అంతస్తుల భవనాలను అనుమతులు లేకుండా నిర్మించడం పంచాయతీకి రావలసిన పెద్ద మొత్తంలో ఆదాయాన్ని గండి కొట్టి అక్రమ నిర్మాణాలు చేపట్టడం అమాయక పేద ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ భూమి దర్జాగా కబ్జా చేసుకొని పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టడం



కొనసాగుతున్నప్పటికీ రెవిన్యూ యంత్రాంగం ఇప్పటివరకు కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడం గత నాలుగు రోజుల నుండి వరుస కథనాలు సాక్షాలతో ప్రచురించిన అప్పటికి గ్రామపంచాయతీ నిశ్శబ్దం వ్యవహరించడం వెనుక అంతరాయం ఏమిటో అని మండల కేంద్రం అంతా పంచాయతీ తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మహాదేవపూర్ మండల కేంద్రం నుండి వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా కలిగి ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 600 లో లో 173 ఎకరాల భూమి కలిగి ఉండడం ఆ భూమిలో దరిదాపు 300 పైచిలుకు అక్రమ కట్టడాలను నిర్మించడం పెద్ద మొత్తంలో కొనసాగుతున్నప్పటికీ గత నాలుగు రోజుల నుండి అక్రమ కట్టడాలపై వరుస కథనాలు ప్రచురించడం జరుగుతున్నప్పటికీ రెవెన్యూ శాఖ పెద్ద మొత్తంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అయినప్పటికీ కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడం అలాగే గ్రామ పంచాయితీ సంబంధం లేకుండానే పెద్ద మొత్తంలో అక్రమ కట్టడాలు నిర్మించడం జరుగుతున్నప్పటికీ గ్రామపంచాయతీ చర్యలు తీసుకోకపోవడం రెవిన్యూ మరియు పంచాయతీ శాఖపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు రెవెన్యూ శాఖ నుండి ఎలాంటి అనుమతి లేనప్పటికీ పంచాయతీ చట్టం కు ససేమీరా అని అక్రమ నిర్మాణాలు చేసిన భవనాలను కూల్చి వేయకుండా డా రెవెన్యూ పంచాయతీ శాఖల్లో ఎందుకు నిశ్శబ్దం వహిస్తున్నారు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## మూడువందల అక్రమ కట్టడాల తో మహా సామ్రాజ్య స్థాపనకు అధిపతి ఎవరు...?



సర్వేనెంబర్ 600 లోని బంజర లో అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో మేజర్ గ్రామ పంచాయతీ ప్రతి విషయం పై దృష్టి పెట్టాల్సి వస్తుంది కానీ అతిపెద్ద ప్రభుత్వ భూమి కలిగిన అతిపెద్ద సర్వే నెంబర్ 600 బంజర్ మండల కేంద్రం నుండి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పెద్ద మొత్తంలో అక్రమ కట్టడాలు నిర్మించి వాటిపై రెండవ అంతస్తుల భవనాలను పలు అక్రమ కట్టడాలు ఇప్పుడే మొదలు పెట్టడం ఇలాంటి కట్టడాలను చీ పడుతున్నప్పటికీ గ్రామపంచాయతీ చట్టం ప్రకారం నమోదు కాకుండా పట్టపగలు అక్రమ నిర్మాణాలు చేపడుతూ ఉంటే వాటిపై దృష్టి పెట్టకపోవడం వెనుక కారణం ఏమిటో అని మండల ప్రజలు పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. చూస్తుండగానే 174 ఎకరాల ప్రభుత్వ భూమిలో 300 బహుళ అంతస్తుల అక్రమ కట్టడాలు కట్టి ఒక మహా సామ్రాజ్యంగా ఏర్పాటు చేసుకుంటున్నారు ఈ అక్రమ కట్టడాల సామ్రాజ్యాన్ని ఏర్పాటుకు పరోక్షంగా సహకరించిన అధిపతి ఎవరు ప్రజలకు అంతుచిక్కడం లేదు.

## అక్రమ కట్టడాలకు ఒక పిల్లర్ కు పదివేలు తీసుకున్నారట.?:

అక్రమ కట్టడాల పై వస్తున్న కథనాలను రోజు రోజుకు కొన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా మండల కేంద్రంలోని వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించబడుతున్న అక్రమకట్టడాల సంబంధించిన రెవెన్యూ శాఖ నుండి ఇలాంటి ఆధారం లేకపోవడం తో పాటు పంచాయతీ చట్టం లో తమ గృహ నిర్మాణం దరఖాస్తు తిరస్కరించబడుతుంది అని తెలుసుకున్న ఎవరైతే అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారో మనకు పంచాయతీ ఇది అని బేరసారాలు కుదురుకొని నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఒక పిల్లర్ కు పది వేల రూపాయల చొప్పున అందించి కట్టడాలు నిర్మించు కొంటున్నట్టు చెప్పుకున్నట్లు మండలంలో పెద్ద ఎత్తున చెప్పు కోవడం జరుగుతుంది. మరోవైపు మండల ప్రజలు పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలపై అందుకేనేమో పంచాయతీ నిశ్శబ్దం వహిస్తుందని మరికొంతమంది చెప్పుకొస్తున్నారు. ఇలా అయితే పంచాయతీ ఖజానాకు పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లి మండల కేంద్రంలో పంచాయతీ ద్వారా అభివృద్ధి పనుల కు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని జిల్లా పంచాయతీ అధికారి మండల కేంద్రంలో అక్రమ కట్టడాలపై విచారణ జరపాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ కట్టడాలు ఏ కదా పంచాయతీ మీటర్ ఫామ్ ఎందుకు వస్తుంది..?

పంచాయతీ చట్టం ద్వారా కేవలం గ్రామకంఠం లోనే నిర్మాణ పనులకు అది కూడా పంచాయతీ చట్టానికి లోబడి ఈ పంచాయతీ లో నమోదైన వాటికి మాత్రమే గ్రామపంచాయతీ నిర్మాణ అనుమతి పత్రం అంత చేయాల్సి వస్తుంది కానీ ఎలాంటి ఆధారాలు లేకుండా అది ఈ పంచాయతీ లో నమోదు అయిందా ఆ నిర్మాణం పంచాయతీ చట్టాన్ని లో బడి ఉందా ఇది ఏమీ చూడకుండా మీటర్ ఫామ్ ను పంచాయతీ నుండి అందించడం వెనుక కారణం ఏమిటి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టిన ఆ నిర్మాణ భవనాన్ని విద్యుత్ శాఖ నుండి మీటర్ ను అమర్చుకునేందుకు విద్యుత్ శాఖ నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ అనుమతి పత్రం లేదా గ్రామపంచాయతీ ద్వారా ఆమోదింపబడిన పత్రాన్ని మాత్రమే విద్యుత్ శాఖ మీటర్ అమర్చుట కు అంగీకరిస్తుంది. ప్రభుత్వ భూమి ఎలాంటి అనుమతి లేకుండా ఆక్రమించుకున్న సర్వే నంబర్ 600 లోని నిర్మాణాలు మరోవైపు పంచాయతీ చట్టానికి ససేమిరా అంటూ అక్రమ కట్టడాలను నిర్మించిన ఆ భవనాలకు పంచాయతీ ద్వారా ఈ భవనం మండల కేంద్రంలోని ఉంది ఈ భవనానికి విద్యుత్ మీటర్లు ఇవ్వగలరని పంచాయతీ ద్వారా మీటర్ ఫామ్ ఏలా అందించడం జరిగింది దీని వెనుక కారణం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు. అక్రమ నిర్మాణాలు చేపట్టినా భవనాలకు మహదేవ్పూర్ గ్రామపంచాయతీ నుండి అందజేసిన మీటర్ ఫామ్ అక్రమ నిర్మాణాల దారులకు ఒక బలమైన ఆధారంగా రేపటి రోజు అక్రమార్కులు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ప్పటికీ విద్యుత్ శాఖ అమర్చిన మీటర్ దానికి అమర్చేందుకు పంచాయతీ నుండి అందించినటువంటి మీటర్ ఫామ్ ద్వారా ఒక బలమైన ఆధారంగా న్యాయస్థానం పరిగణనలోకి తీసుకొని ఆ యొక్క నిర్మాణానికి సర్వహక్కులు వారికి ఇస్తూ తీర్పు ఇచ్చేందుకు ఉపయోగ పడుతుందని మీటర్ ఫామ్ వెనుక పెద్ద ఎత్తున రహస్యాలు దాగి ఉన్నాయని మండల కేంద్ర ప్రజలు అంటున్నారు.

## ఎవరి దగ్గర నుండి డబ్బులు తీసుకోలేదు కట్టడాలు కూల్చేస్తారో అని అసత్య ప్రచారాలు చేస్తున్నారు పంచాయతీ కి సంబంధం లేకుండానే ఇల్లు కట్టారు : పంచాయతీ సెక్రటరీ.



మండల కేంద్రంలో ప్రధాన రహదారి ఇరువైపుల ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్వహిస్తున్న టువంటి అక్రమ కట్టడాల కు సంబంధించిన వారి దగ్గర నుండి పిల్లర్ పదివేల రూపాయలు తీసుకున్నట్లు వస్తున్న సమాచారంపై పంచాయతీ సెక్రటరీ రవీందర్ ను నేటి ధాత్రి వివరణ కోరగా ప్రభుత్వ భూమిలో పంచాయతీ చట్టం నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని వాటికి సంబంధించిన ఏలాంటి పత్రాలు గ్రామపంచాయతీ నుండి అందజేయ లేదని వారికి భవన నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు కూడా ఇవ్వలేదని పత్రికల్లో వచ్చే వార్తలను వారు తమకు ఏమవుతుందో అన్న భయంతో రూపాలు అందించడం జరిగిందని చెప్పుకుంటున్నారు కానీ అది అవాస్తవమని అక్రమ నిర్మాణాలకు గ్రామ పంచాయతీకి ఎలాంటి సంబంధం లేదని గతంలో కూడా అక్రమ నిర్మాణాలపై జిల్లా అధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకొని వాటిని కూలగొట్టడం జరుగుతుందని తెలపడం జరిగింది. అలాగే పలు గృహాలకు విద్యుత్ కనెక్షన్ కొరకు మీటర్ ఫామ్ లు మాత్రం అందించడం జరిగిందని అది వాస్తవం అని తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి అక్రమ కట్టడాలు సహించేది లేదని 600 సర్వే నంబర్ వరంగల్ ప్రధాన రహదారికి ఇరువైపులా నిర్మిస్తున్న కట్టడాలపై తప్పక చర్యలు తీసుకుంటామని సెక్రటరీ రవీందర్ తెలిపారు.

# ప్రతి ఒక్కరూ వాక్సిన్ వేసు కొని కరోన మహమ్మారిని జయించాలి: ఆవుల రవిందర్రెడ్డి



**కూకట్పల్లి,నేటిధాత్రి:** బాలానగర్ డివిజన్లో డోర్ టు డోర్ కోవిడ్ సర్వే పూర్తి చేసుకొని బుధవారం రోజు డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ డిఎస్ కాలనీ లో జిహెచ్ఎంసి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కోవిడ్ వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ ఇంటింటి సర్వే పనితీరును బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివి జన్ లోని ప్రజలు అపోహలు వదిలి ప్రతి ఒక్కరూ వాక్సిన్ వేసుకొని కరోన మహ మ్మారిని జయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్విరొన్మెంటల్ ఆఫీసర్ అశ్విని,హీరో మహిపాల్ రెడ్డి, పిహెచ్సీ డాక్టర్ రంజిత్, సీఆర్పీ మధులత, జవాన్ మల్లేష్, పీహెచ్సీ సిస్టర్స్ శోభారా ణి,భారతి,రోహిణి అంగన్వాడి టీచర్ వసంత లక్ష్మి,ఆర్పీ ప్రీతి,భవాని,శ్రావంతి,రాజేశ్వరి,అరుణ జిహెచ్ఎంసి సిబ్బంది తోపాటు నాయకులు ఆనంద్ రెడ్డి,నర్రా దేవేందర్,మనోహర్ రెడ్డి,ఈ మహేంద ర్,కొత్త దామోదర్,శ్రీనివాస్ ముదిరాజ్, స్వామి గౌడ్, ప్రేమ్ కుమార్,అభిమన్యు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టన





**ఖానాపురం,నేటిధాత్రి:** నేత కానీ కులస్తుల ఆరాధ్య దైవం ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరిగింది...నేతకాని కులస్తులు అందరు అంగరంగ వైభంగా ముత్యాలమ్మ కి ధన్యనివాసం, జలనివాసాం, అనంతరం పాల అభిషేకం, పంచ అబి శేకం పూజలు చేసి డప్పు చప్పు లతోటి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు గా మహబూబాబాద్ ఎస్ఈ జనగాం నరేష్, గ్రామ సర్పచ్ కవిత, రవి, వైస్ ఎంపీపీ ఉమా ఉపేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ రాములు, వార్డ్ సభ్యులు మొద్దు రమేష్, సోమయ్య, మరియు నేత కానీ పెద్దలు,జాడి కిరణ్, దుర్గం ముతయ్య, నర్సయ్య, పెంటయ్య, జే పెంటయ్య, కమిటీ సభ్యులు, జాడి శ్రీను, జనగాం ప్రవీణ్, శ్రీనివాస్, సారంగపని, హనుమంత్, జనగాం రమేష్, వెంకటేష్, చిరంజీవి,సతీష్, సురేష్, శివ, సారంగం, దుర్గ ప్రసాద్, సమ్మయ్య, మరియు అయ్యగారు వెంకన్న, వారి బృందం నేతకానీ కుల మహిళాలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




**మిర్యాలగూడ,నేటిధాత్రి:** సేవా దృక్పథం తో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ శాసనస భ్యులు నల్లమోతు భాస్కర్ రావు కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం లో దామరచర్ల మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ కుందూటి మాధవి సిద్దయ్య, వీ4యూ ట్రస్ట్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భాస్కర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తున్న వీ4యూ ట్రస్టు నిర్వాహకులను, సభ్యులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రశంసించారు. ఉచిత వైద్య శిబిరంలో 200 మంది రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ, ఎక్స్-రే, రక్త పరీక్షలు నిర్వహించినట్టు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ నందిని రవితేజ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మైనారిటీ నాయకులు ఎండీ యూసుఫ్, రైతు సమన్వయ సమితి అద్యక్షులు వీరకోటి రెడ్డి, ఎండీవో ఉమాదేవి, ట్రస్ట్ సభ్యులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మత్స్య పారిశ్రామిక నూతన కార్యవర్గం ఎన్నిక



**నర్సంపేట,నేటిధాత్రి:** పట్టణ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి. నూతన కార్యవర్గ ఎన్నికలు పట్టణ గంగపుత్ర సంఘం నర్సంపేట నందు ఎన్నికల ఇంచార్జ్ తోట శ్రీనివాస్ పర్యవేక్షణలో నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలు గుంటి రమాదేవి,ఉపాధ్యక్షురాలు పూస కవిత,కార్యదర్శి డోలి నేత్ర బిందు,డైరెక్టర్లు గా జీజుల రోజారమణి, చింతల రేఖ, కాపరబోయిన మాధవి, చింతల సుజాత, మేదరబోయిన శైలజ, మైస వసంతకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమానికి పట్టణ గంగపుత్ర సంఘ అధ్యక్షులు గుంటి సంజీవ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ గుంటి రజనీ కిషన్ పాల్గొని కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గుంటి రజనీకిషన్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చేటువంటి అన్ని పథకాలను నర్సంపేట మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లి. సభ్యులు సద్వినియోగ పరచుకుంటూ సంఘ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్యులు మేదరబోయిన సత్యనారాయణ,బయ్య నారాయణ,మేదరబోయిన శ్రీనివాస్, ఎర్రబోయిన కిషన్,చింతల శ్రీనివాసు,అంకాల సుదర్శన్,గుంటి శ్రీనివాస్,లతో పాటు సంఘ సభ్యురాల్లు పాల్గొన్నారు.

# పాఠశాలలో శానిటేషన్ పనుల పరిశీలన

**ఎంపీడీఓ దయాకర్ ఎంఈఓ రత్నమాల**

**చెన్నారావు పేట,నేటిధాత్రి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జల్లి కాలని ప్రాథమిక పాఠశాలలో శానిటేషన్ పనులను మండల అభివృద్ధి అధికారి గడ్డం దయాకర్ మండల విద్యా శాఖ అధికారిణి రత్నమాల లు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 1వతేదీన పాఠశాలలు ప్రారంభించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ శానిటేషన్ వర్కర్స్ తో పాఠశాల ఆవరణలో చెత్త చెదారం పిచ్చిమొక్కలనుతొలగించారు శానిటేషన్ స్ప్రె చెయ్యిచా లన్నారు విద్యార్థులకు కోవిడ్ గురించి వివరించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు కరోనా నిబంధనలు పాటిస్తూ మస్కులు ధరించి భౌతిక దూరం పాటించా లన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బుర్ర అజయ్ కుమార్ ఎం ఐ ఎస్ కోర్దినేటర్ స్వప్న సి ఆర్ పి సంపత్ బాలు ఐ ఆర్ పి లు శ్రీనివాస్ రాజేష్ డేటాఎంట్రీ అపరేటర్ మంద అశోక్ మెసెంజర్ యాదగిరి జిపి సబ్బంది సాధు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ పోలేపల్లి రవి స్థానిక సర్పంచ్ కుండే మల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ సిబ్బంది తో శానిటేషన్ పనులు చేపట్టారు పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను చెత్త ను తొలగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వతేదీన పాఠశాలలు పునరప్రారంభం కానున్నాయి కనుక విద్యార్థులకు కరోనా నిబంధనలు విద్యార్థులు పాటించేవిదంగా అవగాహన కల్పించాలని ఉపాధ్యా యులను కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలకిషన్ ఉపాధ్యాయులు జయశ్రీ నిర్మలదేవి జిపి సిబ్బంది పాల్గొన్నారు.



# వికలాంగుడిపై దాడి చేసిన టీఆర్ఎస్ నాయకునిపై చర్య తీసుకోవాలి

**చెన్నారావు పేట,నేటిధాత్రి:** వికలాంగుడిపై దాడిచేసిన టీఆర్ఎస్ నాయకునిపై చర్యలు తీసుకోవాలని వికలాంగుల-జేఏసీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో వి-జేఏసీ రాష్ట్ర మీడియా కోర్దినేటర్ పల్లకొండ కుమారస్వామి మాట్లాడుతూ దివ్యంగులపై దాడులు జరుగుతున్న వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటా మండలం,వావిలాల గ్రామంలో టి.ఆర్.ఎస్ కార్యక్రమంలో మీటింగ్ జరిగే సభ స్టేజి పైకి వెళ్లి దివ్యంగుడి సమస్యని చెప్పుకోవడానికి వెళ్లితే అవమానకరంగా దాడి చేసి గళ్ళ పట్టి ఈడ్చుకెళ్లిన అధికారపార్టీ నాయకునిపై 2016 ఆర్ పి డి చట్టం ప్రకారం హక్కుల పరిరక్షణ చట్టం సెక్షన్ 92 (బి)(ఈ) ప్రకారం కేసు నమోదు చేసి,అరెస్ట్ చేయాలని కోరారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో వికలాంగుడిపై దాడి చేసిన అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకున్ని అరెస్ట్ చేసి కఠినమైన చర్యలు తీసుకొని జైలుకి పంపాలని కోరారు. సమస్య చెప్పుకోవాలని ప్రయత్నిస్తే అడ్డుకొని దాడి చేయడం సిగ్గు చేటు. వికలాంగుల సంక్షేమం కోసం టిఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందని గొప్పలు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం,టిఆర్ఎస్ నాయకులు వికలాంగునిపై జరిగిన దాడికి ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నించారు. దాడి జరిగి 48 గంటలు గడుస్తున్నా 2016 వికలాంగుల హక్కుల చట్టం రాష్ట్ర కమిషనర్ ఎందుకు స్పందించలేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి రాష్ట్ర కమిషనర్ స్పందించకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. దాడి ఘటనపై రాష్ట్ర కమిషనర్ సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు వికలాంగులపై దాడులు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదనివాపోయారు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యంగుల కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల జేఏసి అధ్వర్యం లో ప్రగతి భవన్ ముట్టడి చేస్తామని పల్లకొండ కుమారస్వామి డిమాండ్ చేసారు



# రేవంత్ రెడ్డి దీక్షకు సంఘీభావం

**టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ దీక్షకు సంఘీభావం....**



**డెస్క్,నేటిధాత్రి:** మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి గ్రామంలో రెండు రోజుల పాటు దీక్షను చేపట్టిన ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు రేవంత్ రెడ్డి కు సంఘీభావం తెలిపినట్లు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో దీక్షలో సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24 మరియు 25 తేదీలలో రెండు రోజుల పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో దీక్ష చేపట్టినట్లు తెలిపారు. దళిత గిరిజన ఆత్మ గౌరవ పేరిట దీక్ష చేపట్టినట్లు తెలిపారు. సి ఎం కేసీఆర్ దత్తత తీసుకున్న గ్రామంలో దీక్ష చేపట్టినట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి గ్రామంలో దీక్ష చేపట్టినట్లు సాదిక్ పేర్కొన్నారు. వెరసి రాష్ట్ర ప్రభుత్వం దళితులు గిరిజనుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. వారి సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ దత్తత గ్రామంలో సమస్యలు తిష్ట వేసాయని పేర్కొంటు సమస్యల పరిష్కారానికి దీక్ష చేపట్టినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి దీక్షకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్న రని అది రేవంత్ రెడ్డి నాయకత్వం తోనే సాధ్యమని ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. దరిమిల దీక్ష సభ స్థలికి మహబూబ్ నగర్ జిల్లా దేవేరకద్ర అసెంబ్లీ నియోజక వర్గ నాయకులు టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి కొండ ప్రశాంత్ రెడ్డి. టీపీసీసీ ఓబీసీ కార్యదర్శి శ్రీనివాస్. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్ రెడ్డి . ఆంజిల్ రెడ్డి నాయకుడు రాజు తదితరులు సమూహంగ వెళ్లి దీక్ష లో రేవంత్ రెడ్డి కు సంఘీభావం తెలిపినట్లు సాదిక్ ఈ సందర్భంగ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షపాతి

**దళిత దండోరా దీక్షలో రేవంత్ రెడ్డిని కలిసిన పిసిసి కార్యదర్శి మహమ్మద్ ఆయుబ్**

**డెస్క్,నేటిధాత్రి:** నేటిధాత్రి: తెలంగాణ ప్రభుత్వం ఒక మాట రోజుకో పథకం పెడుతూ దళితులను దగా చేస్తున్నది కెసిఆర్ నిజస్వరూపాన్ని కళ్ళకు కట్టినట్టు ప్రజలకు తెలియపరుస్తూ రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కెసిఆర్ దత్తత గ్రామం మూడు చింతలపల్లి లో లో రెండు రోజుల దీక్ష చేపట్టి మొదటిరోజు దీక్ష అనంతరం అదే గ్రామంలో నిరుపేద దళిత ఇంట్లో బస చేసి వారి మంచి చెడులు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షపాతి అని తెలియజెప్పి తెలంగాణ ప్రజలకు రానున్న ప్రభుత్వంలో లో మేలు జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇ భరోసా ఇచ్చారు. రెండవ రోజు దీక్షలో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పీసీసీ కార్యదర్శి మహమ్మద్ ఆయుబ్ పాల్గొని వరంగల్ నగరంలో డబుల్ బెడ్ రూమ్ లు గడచిన ఏడున్నర సంవత్సరాలుగా లబ్ధిదారులకు అందక బడుగు బలహీన వర్గాలు దళితులు ఇబ్బంది పడుతున్న విషయం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోగా త్వరలో కార్యాచరణ ద్వారా అధికార పార్టీ నాయకులను వారి ఇళ్లను ముట్టడి చేస్తూ వారిని నిలదీసే కార్యక్రమం చేపడతాం అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో వారి అడుగులకు మడుగులొత్తే వాళ్లకు పదవులు ఇవ్వడం తప్ప వరంగల్ లో అభివృద్ధి చేసిందేమీ లేదు కాబట్టి ఇ కాంగ్రెస్ పార్టీ ప్రజల కై ప్రజల పక్షాన అనునిత్యం పోరాటం చేస్తూ కెసిఆర్ ను గద్దె దింపి సుస్థిర పాలన ఏర్పాటుకై నిరంతరం శ్రమిస్తుంది అని అన్నారు.



# పురుగుల మందుల షాపును ప్రారంభించిన తహాశీల్దార్

**చెన్నారావుపేట,నేటిధాత్రి:** మండలం లోని సూర్యాపేట తండా గ్రామంలో పురుగుల మందుల షాపు ను తహాశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్ జడ్పీటిసి పత్తి నాయక్ లుబుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టు వక్కల తాండల ప్రజలు వ్యవసాయ పంటలకు పురుగుల మందులు కానీ ఎరువులు తండా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు అందుబాటులోకి తీసుకురావడం దారవత్ శోభన్ ను అభినందించారు చుట్టుపక్కల తండా వాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారవత్ కిషన్ ఉపసర్పంచ్ శోభన్ మాజీ ఎంపిటీసీ భద్రు గ్రామస్తులు పుల్య. మోహన్ .భద్రు.స్వామి .గోపి.పాల్గొన్నారు



# రాష్ట్ర బీసీ కమిషన్‌లో ముస్లింలకు చోటు కల్పించర

**టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఆవేదన**

**డెస్క్,నేటిధాత్రి:** ఇటీవల రాష్ట్రంలో బీసీ కమిషన్ లో నియామకాలు జరిగిన సందర్భంలో ముస్లిం మైనారిటీలకు చోటు కల్పించక పోవడం ఏమిటని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సాదిక్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర బీసీ కమిషన్ లో పాలక వర్గాన్ని నియమించిన సందర్భంలో ముస్లిం మైనారిటీలకు విస్మరించారని దుయ్యబట్టారు. టి ఆర్ ఎస్ సర్కార్ వచ్చినపుటినుంచి మైనారిటీ లకు ఎక్కడ కూడా సముచిత స్థానం కల్పించ లేదని పేర్కొంటు రాజ్యాంగ బద్ద పదవులలో ఎక్కడ కూడా అవకాశం కల్పించడం లేదని గుర్తు చేశారు. టే ఆర్ ఎస్ ప్రభుత్వంలో ముస్లిం లకు సముచిత గౌరవం దక్కుతుందని ఆశ పడిన సీఎం మరో సారి అన్యాయం చేశారని ఆరోపించారు. సి ఎం ముస్లిం లకు ఒరదించ దం తప్ప ఆచరణలో మాత్రం ఎక్కడ కూడా కన్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీవోను సవరించి కమిషన్ పునరుద్ధరించడం మంచి పరిణామం అయినప్పటికీ అందులో ముస్లిం మైనారిటీ వర్గాల నుండి స్థానం లేకపోవడం బాధాకరమని గుర్తు చేస్తూ ఏడు సంవత్సరాలుగా ముస్లిం లకు రాజ్యాంగ బద్ద పదవులలో స్థానం కల్పించక పోవడం దురదృష్టకరమని సాదిక్ వాపోయారు. బీసీ కమిషన్ పేరుతో మరోసారి ముస్లింలకు మోసం చేసారని ఆరోపించారు. ముస్లింలు కేవలం ఓట్లు వేసేందుకె తప్ప అధికార పదవులు దరి చేరవని ఆవేదన వ్యక్తంచేశారు.



# జన్మ దిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**డెస్క్,నేటిధాత్రి:** పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి (దేశాయి) ఆదేశాలమేరకు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకల అనిల్ యాదవ్ - అఖిల కూతురు ప్రిన్సి మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని వారికి, వారి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందించి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ప్రిన్సిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు దుపాకి సంతోష్ కుమార్, పసునూరి శ్రావణ్ కుమార్, వల్లెం సుధాకర్, అంకేశ్వరపు రాజు, కృష్ణ నగర్ గ్రామా పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, కార్యనిర్వహణ అధ్యక్షులు వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి రవి యాదవ్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు దేవనబోయిన వీరస్వామి రమ దంపతుల కుమార్తె భవాని మహేష్ యాదవుల వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జెడ్పిటిసి సరోజ హరికిషన్, వైస్ ఎంపిపి రామారావు పుండరీకం, టిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి శివకుమార్, మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, పొడి శెట్టి సత్యం, మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వీరభద్రం, టిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పేదింటి బిడ్డకు పెద్ది దంపతులు అండ

**నల్లబెల్లినేటిధాత్రి:** గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన అల్లే సుందరి పుట్టుకతోనే అంగవైకల్యంతో పాటు బాల్యంలోనే తల్లి తండ్రులను కోల్పోయి ఎవ్వరు లేక అనాధగా మారడంతోపాటు ఉండటానికి కనీసం ఇల్లుకూడా లేక దీనస్థితిలో జీవితాన్ని గడుపుతుందిగత ఎమ్మెల్యే ఎన్నికల ఇంటి0టి ప్రచారంలో భాగంగా గుండ్ల పహాడ్ లో పెద్ది స్వప్న కు ఆమె తారసపడింది, ఆ సందర్భంగా అల్లే సుందరి ధీనస్థితిని చూసి చలించిపోయిన పెద్ది స్వప్న అప్పుడు తక్షణ సాయంగా కొంత ఆర్ధిక సాయంతో పాటు ఆమెకు ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ తోచిన విధంగా ఆదుకుంటూ వస్తున్నారు. ఆరోజున అనాధ బిడ్డకు తన మాటగా నీకు ఒక మంచి వ్యక్తిని చూసి పెళ్లి కూడా చేసే బాధ్యత నాది అని కొండంత ధైర్యానిచ్చి ఆమె ప్రత్యేకత చొరవ తీసుకొని నర్సంపేట పట్టణం మాదన్నపేట రోడ్ లో చిన్న కిరాణా దుకాణం(డబ్బా) పెట్టుకుని జీవిస్తున్న అంగవైకల్యుడైన దండు వెంకన్న ను చూసి సుందరిని పెళ్లి చేసుకొని ఆమెకు జీవితాన్ని ఇవ్వాలని మీ ఇద్దరికి అండగా నేను ఉంటానని హామీ ఇచ్చి స్థానిక పార్టీ నాయకులను ఒప్పింపజేసి మేజర్లు అయిన వారు ఇద్దరి అంగీకారంతో పుట్టింటి వారు ఏ విధంగానైతే సాంప్రదాయ బద్దంగా చీరె-సారేలతో పాటు పుస్తెలు-మెట్టెలు కానుకగా అందించి కొంత ఆర్ధిక సాయం చేసి ఇరువురి కుటుంబీకులు మరియు గుండ్ల పహాడ్ గ్రామస్తుల సమక్షంలో హిందూ సంప్రదాయ బద్దంగా బుధవారం దగ్గరుండి పెండ్లి జరిపించి ఆదర్శ జంటకు కొండంత అండనిచ్చి తన మంచి మనస్తత్వాన్ని చాటుకున్న జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో గు0డ్ల పహాడ్ గ్రామ పెద్దలు, నాయకులు చింత కొమురల్లి, బైరుపాక సుధాకర్, కొండోజ్ వెంకన్న, డి. శ్రీధర్, ఎండీ. మైనొద్దీన్, కొలువుల సాంబయ్య, గోనెల సాంబయ్య, మర్రి కోమరి, మెడిద శ్రీనివాస్, యువ నాయకులు వర్ధం నరసింహా రెడ్డి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



- అంగవైకల్య దంపతుల వివాహానికి అన్ని తానై దగ్గరుండి వివాహం జరిపించిన
- జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి

# పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ హర్సింగ్

**చెన్నారావుపేట -నేటిధాత్రి:** జిల్లాపరిషత్ పాఠశాలను జాయింట్ కలెక్టర్ హర్సింగ్ సందర్శించారు. బుధవారం పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం లేకుండా చూడాలని అలాగే పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ 1 నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేప థ్యంలో విద్యార్థులకు కరోనా పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దయాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలెపల్లి రవి, పంచాయతీ కార్యదర్శి బాల కిషన్ గౌడ్, ఉపాధ్యాయులు జయ శ్రీ, నిర్మల దేవి, సి ఆర్ పి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# వ్యవస్థను కాపాడటం మన సామజిక బాధ్యత

**కెయు క్యాంపస్,నేటిధాత్రి:** విశ్వవిద్యాలయ బిసీ సెల్అద్వర్యంలో సంచాలకులు డాక్టర్ పంతంగి వెంకటేశ్వర్లు అధ్యక్షతన విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఆగష్టు 25 న నిర్వహించిన "బి.పి. మండల్ 103వ జయంతి" సభ లో ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడారు. యూనివర్సిటీలు సాంఘిక సంస్కరణలకు మూలంగా ఉండాలి, పోటి ప్రపంచంలో పునర్ నిర్మాణం కావాలి, భవిష్యత్ తరాలకు మార్గదర్శకం కావాలి, మన అంతిమ లక్ష్యం సామజిక న్యాయం అన్నారు. సంక్షేమ రాజ్య స్థాపన ఉద్దేశ్యంగా ఉండాలి, డాక్టర్ బాబాసాహెబ్, నారాయణ గురు, మహాత్మా జ్యోతి రావు పులే, సావిత్రి బాయి పులే, సాహు మహారాజు లాంటి మహనీయుల కృషి పలితమే నేటి సమాజం అన్నారు. గౌరవ అతిదిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య బి వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ నేటి సమాజం మహనీయుల త్యాగాలను మరవవద్దు అన్నారు. పీడన నుంచి బయట పడాలి అన్నారు, యూనివర్సిటీ లు ఆ బాధ్యతలు తీసుకోవాలి అన్నారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే మురళి మనోహర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవ ప్రదంగా జీవించే హక్కు ఉంది, ప్రతి ఒక్కరిలో సాంఘిక బాధ్యత మరియు చట్టబద్ధమైన బాధ్యత ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య పి మల్లారెడ్డి, ఆచార్య టి శ్రీనివాసరావు, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య, డాక్టర్ టి శాస్త్రి, డాక్టర్ సి జే శ్రీలతా, డాక్టర్ ఎస్ జ్యోతి, డాక్టర్ మమత, డాక్టర్ కే సుజాత, డాక్టర్ ఎస్ సుజాత, కే నర్సయ్య, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఎస్సై



**నడికూడ నేటిధాత్రి:** మండలం లోని సర్వా పూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన హరితహారం లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో ముఖ్య అతిథిగా దామెర ఎస్సై శ్రీలత, మరియు ఏఎస్సై చారి, మరియు నడికూడ మండల ఏ పి ఓ విద్యావతి, గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమం అనంతరం గ్రామంలో జాబ్ కార్డ్స్ పంచడం జరిగింది. అనంతరం గ్రామానికి మొదటిసారిగా బాధ్యతలు తీసుకున్న ఎస్సై మరియు ఏ పీ ఓ లకు శాలువతో గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భోగి శ్రీలత, ఎస్ఐ శ్రీలత, ఏ పీ ఓ విద్యావతి, పంచాయతీ పాలకవర్గం, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావ్య, టి ఎ స్వప్న, అంగన్వాడీ టీచర్ కల్పన, కారోబార్ నాగరాజు, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌పి కుటుంబానికి చేయూత

**హుజుర్నగర్,నేటిధాత్రి:** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుకి చెందిన గొట్టె గోవిందరాజు ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశానుసారం మాజీ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ సతీమణి 20 వ వార్డు కౌన్సిలర్ దొంతగాని పద్మ గొట్టె గోవింద రాజు కుటుంబాన్ని పరామర్శించి నంతాపాన్ని తెలిపారు. మెప్మాలో ఆర్ పి గా పనిచేస్తున్న గోవిందరాజు భార్య గొట్టె వీరలక్ష్మి కి రూ. 20 వేలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఆర్. పి లు, సమభావన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



నేటిధాత్రి

వరంగల్ హన్మకొండ



26-08-2021 గురువారం

# పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు నివారించవచ్చు



**వరంగల్, నేటిధాత్రి:** పరిసరాల పరిశుభ్రత లోపించి నీరు నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని కావున ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, దోమలు కుట్టకుండా వ్యక్తి గత రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.కె.లలితా దేవి విజ్ఞప్తి చేశారు. జ్వరం ఉన్నవారు దగ్గరలోని ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకొని డాక్టర్ల సలహా మేరకు ఎంజిఎం ఆసుపత్రిలో డెంగ్యూ నిర్ధారణ ఎలీషా టెస్టు చేపించుకోవాలని, ఈ ఎలీషా టెస్టు ద్వారా మాత్రమే డెంగ్యూ గా నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలిపారు.అన్ని జ్వరాలను డెంగ్యూ జ్వరాలుగా భావించరాదని, కొందరు %అంఱ% ఏజి ,ఐ జి జి ,ఐ జి ఎం యాంటి బాడిస్ పరీక్షలు నిర్వహిస్తు, డెంగ్యూ కేసులుగా నిర్ధారించడం జరుగుతుందని, ఈ పరీక్షల ద్వారా కేవలం డెంగ్యూ సస్పెక్ట్ మాత్రమే చేయవచ్చని, తప్పుడు నిర్ణయాలతో ప్రజలను అయోమయానికి గురిచేయడం తగదని డి ఎం హెచ్ ఓ తెలిపారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జ్వరం వచ్చిన వారు దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గాని ఆరోగ్య కార్యకర్తల గాని సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని వారు చెప్పిన విధంగా చికిత్స తీసుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా కుట్టకుండా, దోమతెరలు వాడాలని, పూర్తిగా శరీరం కప్పి ఉంచే విధంగా దుస్తులను వాడాలని కోరారు.

# మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



- జిడబ్ల్యూ ఎంసీ మేయర్ ఆధ్వర్యంలో టెక్స్టైల్ నిపుణులచే ఎస్.హెచ్.జీ. మహిళలకు అవగాహన కార్యక్రమం...
- మంత్రి కేటీఆర్ చొరవతో కేటెక్స్ సంస్థతో ఇటీవల కుదిరిన ఒప్పందం.
- బల్దియా మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, నేటిధాత్రి :** స్వయం సహాయక బృంద(ఎస్.హెచ్.జీ)సభ్యులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బుధవారం వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఎస్.హెచ్.జి సంఘ సభ్యులు, టి.ఎల్.ఎఫ్ సభ్యులు, రిసోర్స్ పర్సన్స్(ఆర్.పి.లు),కమ్యూనిటీ ఆర్గనైజర్స్ (సి.ఓ)లకు ఏర్పాటు చేసిన అవగాహన జరిగింది.ఈ కార్యక్రమంలో మేయర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కే.సి.ఆర్, పురపాలక, ఐ టి, టెక్స్టైల్స్ శాఖ మాత్యులు కే.టిఆర్ల



సహకారంతో గీసుకొండలో సుమారు 1200 ఎకరాల్లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కోసం స్థల సేకరణ చేయడం జరిగిందని, పురపాలక,పరిశ్రమల శాఖ మాత్యులు కే.టి.ఆర్ ఒక విజన్,ఒక వినూత్న ఆలోచనతో దేశం లోని అతిపెద్ద మెగా టెక్స్ టైల్ పార్క్ కు శ్రీకారం చుట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం కాకతీయ టెక్స్ టైల్ పార్క్ దేశం లోనే ఒక మోడల్ పార్క్ గా నిలువనుందని అన్నారు.కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కే.టి.ఆర్ చొరవ తో కేరళ కు చెందిన కేటెక్స్ సంస్థ ప్రతినిధులతో హైద్రాబాద్ లో రూ.1000 కోట్ల ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని, ఇందులో భాగంగా సుమారు 11 వేల మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని అన్నారు.మెప్మా పరిధి లో పనిచేస్తున్న ఔత్సాహిక ఎస్.హెచ్.జీ. సభ్యులకు హైద్రాబాద్ నుండి టెక్స్టైల్స్, ఐ టి నిపుణులతో దీనిపై అవగహన కల్పించడం జరిగిందన్నారు.3 నెలల పాటు స్పిన్నింగ్, డైయింగ్, నిట్టింగ్,మ్యానుప్యాక్చరింగ్ లలో శిక్షణ అందజేస్తారని ఇట్టి బృహత్తర అవకాశాన్ని మహిళ సంఘ సభ్యులు వినియోగించుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. ఇందుకోసం అంతర్జాలం ద్వారా నైపుణ్య సహిత, నైపుణ్య రహిత విభాగాల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని మేయర్ అన్నారు.రాష్ట్ర ఐ.టి.ఈ, ఇండస్ట్రీస్ అసోసియేట్ కన్సల్టెంట్ ఐశ్వర్య చకిలం మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోనే వస్త్ర నైపుణ్యం ఉందని,వాటిని వినియోగించుకోవడం ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని, ప్రభుత్వం తరపున మిషినరీ ద్వారా వస్త్ర ఉత్పత్తి ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, నిజాం కాలం నుండి ఇక్కడ సంస్థలు ఉన్నప్పటికిని పూర్తి స్థాయిలో ఉపాధి అవకాశాలు లభించలేవని,ప్రభుత్వం టెక్స్ టైల్ పాలసీ ద్వారా కొన్ని బెనిఫిట్స్ అందజేస్తూ కంపెనీ లను ఆహ్వానించి, ప్రోత్సహించడం జరుగుతుందని వస్త్ర ఉత్పత్తిలో ప్రపంచంలో నే 2 వ స్థానంలో కొనసాగుతున్న కేరళ కు చెందిన కేటెక్స్ సంస్థ 1964 వ సం. కేటెక్స్ గ్రూప్ పేరుతో కొచ్చి లో ప్రారంభించడం జరిగిందని, ప్రస్తుతం వీరు 12 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, బలమైన సాంకేతికత, టెక్స్ టైల్ రంగం లో దిగ్గజాలుగా పేరు గడించారని, సంస్థ తెలంగాణలో 70-80%మహిళలకు ఉపాధి కల్పించడానికి సుముఖంగా ఉన్నారని, గార్మెంట్రీ యందు ఉత్తమ శిక్షణ అందజేస్తారని ఇందుకోసం క్రమశిక్షణ అత్యవసరం అని అన్నారు.టెక్స్ టైల్ ఓ.ఎస్.డి. డాక్టర్ శాంత తౌటం మాట్లాడుతూ 1200 ఎకరాల్లో పరిశ్రమను 3 రకాలుగా విభజించడం జరుగుతుందని మొదటి దశలో యు.కె.బేస్డ్ సాంకేతికత లో ప్లాస్టిక్ నుండి లాన్ తయారు చేయడం లాన్ నుండి వస్త్రాన్ని తయారు చేయడం జరుగుతుందని, రెండవ దశ లో దక్షిణ కొరియా కు చెందిన యంగ్ వన్ సంస్థ స్పిన్నింగ్ విధానం లో వస్త్రాన్ని తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. నైపుణ్యం సాధించి చేనేత పరిశ్రమ ద్వారా స్వయం ఉపాధి పొందాలని అన్నారు.టెక్స్ టైల్ డిజైనర్ దివ్యారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ దిగ్గజ సంస్థ కేటెక్స్ అని,నగరం లోని 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని,స్వయం సహాయక మహిళ బృంద సభ్యులు ఇట్టి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, పని మొత్తం యంత్రాల సహాయం ద్వారా జరుగుతుందని, స్పిన్నింగ్ ప్రక్రియలో భాగం గా పత్తిని యంత్రాల ద్వారా వేరుచేయడం జరుగుతుందని,డైయింగ్ లో భాగం గా వస్త్రాలకు రంగులు అద్దడం జరుగుతుందని, నిట్టింగ్ లో అల్లిక పనులు ఉంటాయని శిక్షణ సమయం లో ఏకాగ్రతతో నేర్చుకుంటే పని సులభమౌతుందని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ సి.హెచ్.నాగేశ్వర్,పి.డి.మెప్మా భద్రు నాయక్, టీ. ఎం.సి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు



**కాజీపేట,నేటిధాత్రి:** కాజీపేట మండలం మడికొండ గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లికి భక్తులు ఘనంగా బోనాలు సమర్పించారు. పోచమ్మ తల్లి అందరిని చల్లగా ఉంచాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు పడాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించుకున్నారు. మహిళలు ఇంటికో బోనం చొప్పున ఎత్తుకొని ఆలయానికి చేరుకొని ఆలయ పూజారి పైడిపాల సురేష్ ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి పూజలను నిర్వహించి బోనాలు చెల్లించుకున్నారు. డప్పు వాయిద్యాల నడుమ భక్తుల రాకపోకలతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి.

# పాస్టర్ హాని జాన్సన్ అరెస్టును ఖండిస్తున్నాం



**కాజీపేట, నేటిధాత్రి:** తన యొక్క భావాన్ని శాంతియుతంగా సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తపరిచిన పాస్టర్ హాని జాన్సన్ ను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మానవ హక్కుల నేర నిరోధక సంఘం జాతీయ చైర్మన్ బొడ రాకేష్ నాయక్ అన్నారు. కాజీపేటలోని మీడియా పాయింట్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టం ముందు అందరిని సమానంగా చూడవలసిన ప్రభుత్వం, చట్టప్రకారం తన యొక్క కర్తవ్యాన్ని నిర్వహించడం లేదని అన్నారు. దేశంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు బాధాకరమని, గతంలో బైబిల్ ను, క్రైస్తవాన్ని దూషిస్తూ రెండు వర్గాల మధ్య విభేదాలు కలిగేలా ప్రయత్నం చేసిన వారిపై 2017 లో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ బాధ్యులపై ఇప్పటికీ చర్యలను చేపట్టకపోవడం బాధాకరమన్నారు. తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసిన పాస్టర్ హాని జాన్సన్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాన్ మార్కండేయ, దేవదానం, మంద కుమార్, ఇమ్మానుయేల్ తదితరులు పాల్గొన్నారు.

# ముందుస్తు జాగ్రత్తలతో నులిపురుగులను నిర్మూలించవచ్చ

## 1 నుండి 19 సంవత్సరముల మధ్య వయసు ఉన్న వారందరికి అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలి

వరంగల్,నేటిధాత్రి: ముందుస్తు జాగ్రత్తలతో నులిపురుగులను నిర్మూలించవచ్చని హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ.డాక్టర్.కె.లలితా దేవి గారు తెలియచేశారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 25/08/2021 నుండి 31/08/2021 వరకు ఆశలు,ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు కోవిడ్ నిభందనలు పాటిస్తూ ప్రతి ఇంటికి వెళ్ళి అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని, జ్వరం, గొంతు నొప్పి, తీవ్ర అనారోగ్య సమస్యలున్న పిల్లలకు ఇవ్వడం జరగదన్నారు. కోవిడ్ కారణముగా విధ్యా సంస్థలు మూసివేసిన కారణముగా సిబ్బంది ఇంటికి వచ్చినపుడు తల్లి దండ్రులు పిల్లలకు తప్పకుండా నులిపురుగుల మాత్రలు వేయించాలన్నారు. 1 నుండి 2 సం. ల వారికి సగం అల్బెండజోల్ మాత్ర, 2 స%శీ%. ల పై బడిన వారికి పూర్తి మాత్ర ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2 లక్షల 86 వేల 324 మందికి మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు.నులి పురుగుల వలన పిల్లల్లో కడుపు నొప్పి రావడం,



ఆకలి మందగించడం, ఏకాగ్రత కోల్పోవడం జరుగుతుందని కావున ప్రతి 6 నెలలకు తప్పకుండా అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు.

# పోచమ్మ ఆలయంలో రేకుల షెడ్డు పునః నిర్మాణం

**కాజీపేట, నేటిధాత్రి:** కాజీపేట మండలంలోని మడికొండ మెట్టుగుట్ట దేవస్థాన ప్రాంగణంలో గల పోచమ్మ తల్లి దేవాలయానికి భక్తుల సౌకర్యార్థమై కీ.శే.పల్లపు (నంబర్ ) వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రేకుల షెడ్డును పునః నిర్మాణం చేయించారు. గతంలో ఉన్న రేకుల షెడ్డు శిథిలావస్థకు చేరడంతో తమ తండ్రి జ్ఞాపకార్థం రేకుల షెడ్డును తిరిగి పునర్నిర్మించారు. ఆలయ ఆవరణలో సేద తీరేలా భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు ను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చిన పల్లపు కుమారస్వామి, పల్లపు బాబులను ఆలయ కార్యనిర్వహణాధికారి వీరస్వామి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ రవీందర్,



ధర్మకర్తలు నల్లా హేమలత, పల్లపు రాజ్ కుమార్, నిగ్గుల రవి, వస్కుల రమేష్, ఆకుతోట రాజేందర్, పెద్ది ప్రభాకర్, ఆలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు



**కాజీపేట, నేటిధాత్రి:** ఓబీసీ రిజర్వేషన్ల ప్రధాత అయిన బీపీ మండల్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేయాలి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం కాజీపేట చౌరస్తా లో బీపీ మండల్ యాదవ్ 103వ జయంతి వేడుకలను అర్బన్ జిల్లా అధ్యక్షులు గోగికార్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రతాపగిరి విజయ్ కుమార్ హాజరై బీపీ మండల్ యాదవ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ పోరాట మార్గంలో సీఎం పదవిని సైతం కోల్పోయిన మహోన్నత వ్యక్తి బీపీ మండల్ అని అన్నారు. బీసీలకు రావాల్సిన హక్కులు, చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు, విద్య, వైద్య రంగాల్లో ,సమాన అవకాశాలు రాకపోవడం దురదృష్టకరమాన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని బీపీ మండల్ త్యాగం చేశారని, ఆయనను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు. బీసీలందరు ఐక్యంగా పోరాడాలని, కలిసి నడిస్తే హక్కులను సాధించుకోవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బర్కం రాంమోహన్ మాట్లాడుతూ కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామెరుప్పుల జనార్దన్, యశబోయిన సాంబయ్య, కమాటం శ్రీనివాస్, వెలకంటి రాజనంద చారి, గుంటి మధుసూదన్, అబ్బోజు శంకర్ మూర్తి, గోపు సర్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలి

- ఇంజనీరింగ్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలతో పనుల పురోగతి పై సమీక్ష
- అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలి
- స్మార్ట్ సిటీ పనులను వేగవంతంగా పూర్తి చేయండి: మేయర్ గుండు సుధారాణి



**వరంగల్,నేటిధాత్రి:** స్మార్ట్ సిటీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. బుధవారం మేయర్ ఛాంబర్ లో ఇంజనీరింగ్ అధికారులు,ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ లతో జరిగిన సమన్వయ సమావేశంలో నగరంలో కొనసాగుతున్న స్మార్ట్ సిటీ పనుల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ లో నగరంలో కొనసాగుతున్న ఆయా అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని లేని పక్షంలో ఆయా ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలని ఆదేశించారు.రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద రూ 36 కోట్లతో చేపట్టే బయో మైనింగ్ ప్రాజెక్ట్ టెండర్ పూర్తయి సర్వే జరుగురున్నదని, వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.ఉర్సు గుట్ట వద్ద 5 ఎం ఎల్ డి, ప్రగతినగర్ లో 15 ఎం ఎల్ డి , ఎస్ టి పి పనులు కొనసాగుతున్న దృష్ట్యా త్వరితగతిన పూర్తిచేయాలని, రెడ్డిపురం లో 100 ఎమ్మెల్డి ఎస్టీపి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సూచించారు.నగరంలో స్మార్ట్ రోడ్ ఫేస్ 1 క్రింద జరుగుతున్న ఆర్4 పనులు దాదాపు పూర్తయినందున ఈ నెల చివరి నాటికి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని తెలిపారు ఆర్3 రోడ్ నిర్మాణం ఈ నెల చివరి కల్లా పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని. ఆర్2 రోడ్ సెప్టెంబర్ వరకు, ఆర్1 స్మార్ట్ రోడ్ డిసెంబర్ 2021 చివరి నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ , పూర్తవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా స్మార్ట్ రోడ్ ప్యాకేజీ 1 క్రింద ఇంకను మిగిలియున్న ఫ్యూట్పాత్, ఛాంబర్ ల ను సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని చెప్పారు. జంక్షన్ల విస్తరణలో, కొన్ని చోట్ల డ్రైన్,మాన్ హోల్ ల నిర్మాణాలలో ఏర్పడుతున్న సమస్యలు, ఆటంకాలను తొలగించి పూర్తి చేయుటకు ఏజెన్సీలను సహకరించాలని అధికారులను కోరారు.నగర నలువైపులా వరంగల్ - హైద్రాబాద్, వరంగల్-ఖమ్మం, వరంగల్-నర్సంపేట, వరంగల్- కరీంనగర్ ప్రధాన రహదారులపై ఆహ్వాన ముఖ ద్వారాల ఏర్పాటు పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోడం వల్ల ఏజెన్సీకు నోటీస్ లు జారీ చేయడం జరిగిందని, అధిక మెన్ అండ్ మెటీరియల్ సమకూర్చుకొని అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని, వరంగల్-ములుగు ప్రధాన రహదారి గ్రాండ్ ఎంట్రన్స్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. కేంద్రీయ, ప్రాంతీయ గ్రంధాలయాల నవీకరణ , భద్రకాళి బండ్ పై డ్రైన్, అసంపూర్తి పనులలో వేగం పెంచి గడువులోగా పూర్తి అయ్యేలా చూడాలని కోరారు.పోతన వద్ద నిర్మిస్తున్న లాండ్రి మార్ట్ ఫేస్2 పనులు అక్టోబర్ నాటికి పూర్తి చేయాలన్నారు. రెడ్డికాలనిలో లాండ్రి మార్ట్ ఫేస్1 నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ కనబరచి ఆయా అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ, స్మార్ట్ సిటీ పీఎం ఓ ఆనంద్ వోలెటి, ఈ ఈ లు శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావు, రాజయ్యా, లక్ష్మరెడ్డి, డి ఈ లు నరేందర్, రవికుమార్,రవి కిరణ్, సంతోష్ బాబు, హెర్నిక్స్ నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


www.netidhatri.com
నేటిధాత్రి
Webportal
You Tube
జర్నలిస్టులకు
ఆహ్వానం
నిజాల నిప్పు కణం–
వాస్తవాల దృశ్య రూపం
'నేటిధాత్రి' టీవీలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా
అన్ని ప్రాంతాల నుంచి విలేకరులు కావలెను.
జర్నలిజం మీద ఆసక్తి, అనుభవజ్ఞులైన వారు
సంప్రదించగలరు
కట్టా రాఘవేంద్రరావు
సీఈవో-నేటిధాత్రి టీవీ
8297779999, 9908658888

## దుకాణాలకు రూ.24500 లు జరిమాన

**వరంగల్, నేటిధాత్రి :** చెత్తను రోడ్లపైన వేసిన దుకాణాలకు రూ. 24500 లు జరిమానాలు విధించినట్లు టాస్క్ ఫోర్స్ టీం సానిటరీ సూపర్ వైజర్ బి. నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం. హెచ్.ఓ.ఆదేశం మేరకు ప్రత్యేక టాస్కోర్స్ బృందం హన్మకొండలోని టైలర్ స్ట్రీట్,హన్మకొండ చౌరస్తా,ఏనుగుల గడ్డ ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారులకు చెత్తను రోడ్ లపైన వేస్తున్నందున జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. వ్యాపారస్తులు తప్పకుండా డస్ట్ బిన్ వాడాలని అవగాహన కలిగించడం జరిగిందని,కానీ వారు నిబంధనలు ఉల్లంగిస్తూన్నందున జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. అనిల్ కుమార్,జవాన్లురాము, నవీన్, శ్యామ్,సందీప్,మహేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు:చెత్తను రోడ్లపైన వేసిన దుకాణాలకు రూ. 24500 లు జరిమానాలు విధించినట్లు టాస్క్ ఫోర్స్ టీం సానిటరీ సూపర్ వైజర్ బి. నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.ఎం. హెచ్.ఓ.ఆదేశం మేరకు ప్రత్యేక టాస్కోర్స్ బృందం హన్మకొండలోని టైలర్ స్ట్రీట్,హన్మకొండ చౌరస్తా,ఏనుగుల గడ్డ ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారులకు చెత్తను రోడ్ లపైన వేస్తున్నందున జరిమానాలు విధించడం జరిగిందని తెలిపారు. వ్యాపారస్తులు తప్పకుండా డస్ట్ బిన్ వాడాలని అవగాహన కలిగించడం జరిగిందని,కానీ వారు నిబంధనలు ఉల్లంగిస్తూన్నందున జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు,. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. అనిల్ కుమార్, జవాన్లురాము,నవీన్,శ్యామ్,సందీప్, మహేష్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## కమర్షియల్ కాంప్లెక్స్ బహిరంగ వేలం



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** బుధవారం నాడు కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధి హనుమంతు కుడా చైర్మెన్ మర్రి యాదవ రెడ్డి తో కలసి కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ పరిధిలోని బస్టాండ్ దగ్గర గల కమర్షియల్ కాంప్లెక్స్ బహిరంగ వేలం నిర్వహించారు. ఈ కాంప్లెక్స్ జి ప్లస్ త్రి 50 వేల స్క్వేర్ ఫీట్ల విస్తీర్ణం కలదని పేర్కొన్నారు. ఈ భవనం బహిరంగ వేలంలో జి. వీరస్వామి, ఏ. రవీందర్, వి. శ్రీనివాస్ లు అనే వ్యక్తులు ఒకొక్కరు 5లక్షల రూపయల ఈఎండిలను చెల్లించి ఈ వేలంలోపాల్గొన్నారు.ప్రభుత్వ నిబంధనల మేరకు వేలంలో పాల్గొన్న వి. శ్రీనివాస్ కు లీజు కు ఇవ్వడం జరిగింది. ఈ కాంప్లెక్స్ లీజుకు గత నాలుగు సంవత్సగ్గగ్రాల నుండి ఎవ్వరూ ఆసక్తి చూపలేదని ,ఇప్పుడు వి.శ్రీనివాస్ ఈ వేలంలో పాల్గొని కాంప్లెక్స్ ను లీజు పొందారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, సెక్రటరీ మురళీధర్ రావు, ఈ ఈ భీం రావు, ఏ ఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆడిటోరియంలో ఫోటోల ప్రదర్శన



**సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** స్వాతంత్ర్యోద్యమ ఘట్టాలకు ప్రతిబింబంలా క్షేత్ర ప్రచార విభాగ ఛాయాచిత్ర ప్రదర్శన **– స్వాతంత్ర్య పోరాట అమృతోత్సవాలను ఫోటో ప్రదర్శన ప్రారంభించిన నిట్ సంచాలకులు ఎన్వీ రమణారావు– ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర– మూడు రోజుల పాటు నిట్ కేంద్రంగా కొనసాగనున్న చాయాచిత్ర ప్రదర్శన.** స్వాతంత్ర్య పోరాట ఘట్టలకు అద్దం పట్టేలా భారత సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన క్షేత్ర ప్రచార విభాగం వరంగల్ యూనిట్ ఛాయాచిత్ర ప్రదర్శన నిలుస్తోందని నిట్ సంచాలకు శ్రీ ఎన్వీ రమణారావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య అమృతోత్సవాలలో భాగంగా నిట్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వాసు చంద్రతో కలిసి నిట్ సంచాలకులు శ్రీ ఎన్వీ రమణారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అరుదైన ఛాయ చిత్రాలను నిట్ రిజిస్ట్రార్ కె.గోవర్ధన్‌రావు, క్షేత్ర ప్రచార అధికారి శ్రీధర్ సూరునేని ఐఐఎస్ తో కలిసి వారు వీక్షించారు.అనంతరం నిట్ సంచాలకు ఎన్వీ రమణారావు మీడియాతో మాట్లాడుతూ రీజినల్ ఔట్ రీచ్ బ్యూరో హైదరాబాద్ సారథ్యంలోని క్షేత్ర ప్రచార విభాగం వరంగల్ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిట్ కేంద్రంగా కొనసాగ నున్న ఛాయాచిత్ర ప్రదర్శనలో అరుదైన ఘట్టలను వీక్షించవచ్చునని పేర్కొన్నారు. నేటి తరానికి స్వాతంత్ర్య ఉద్యమం గురించి తెలియజేసేందుకు ఈ ఎగ్జిబిషన్ ఉత్తమ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వాసు చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో దేశభక్తి పెంపొందించేందుకు క్షేత్ర ప్రచార విభాగం ఏర్పాటు చేసిన ఈ ఫోటో ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. నిట్ రిజిస్ట్రార్ గోవర్ధన్‌రావు దేశ ప్రజల్లో జాతీయత భావం పెంపొందించేలా ఈ ఛాయ చిత్ర ప్రదర్శన ఉందని ప్రశంసించారు. నిట్ బోధన, బోధేనతర సిబ్బంది, ఉద్యోగులు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా ఛాయ చిత్ర ప్రదర్శనను వీక్షించారు.

## స్వయం సహాయక సంఘాల పారిశ్రామిక అభివృద్ధి



**సుబేదారి ( వరంగల్ అర్బన్) నేటిధాత్రి:** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్వయం సహాయక సంఘాల పారిశ్రామిక అభివృద్ధి కార్యాచరణ సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలు ఎంతో నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, పూజ సామగ్రి కి సంబంధించిన వస్తువుల తయారీలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉన్నారన్నారు. డిటర్జెంట్ మరియు క్యాండీల్స్ ఇంటికి సంబంధించిన ఉపోయోగకరమైన వస్తువులు తయారు చేస్తూ ఇతర జిల్లాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు జిల్లాలో తయారు చేస్తున్న వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించి వారిని పారిశ్రామికంగా అభివృద్ధి చేయలనేదే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచన అని తెలిపారు. తయారు చేసిన ప్రతి వస్తువులను మార్కెటింగ్ చేసి ఆర్థికంగా వారిని బలపరిచి ఉన్నత స్థానంలో చూడలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం అని తెలిపారు. మల్టీనేషనల్ కంపెనీ లకు దీటుగా వారి అభివృద్ధికి సహకారాన్ని అందిస్తాం అని గౌరవ మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు అని తెలిపారు. కరోన కారణంగా ఆర్థికంగా వెనుకబడిన అన్ని వర్గాలను ఆదుకుని ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ఆదుకోవాలని ఈరోజు ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే ప్రారంభం కానున్న మెగా టెక్స్ టైల్ పార్క్ లో పెద్ద ఎత్తున మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ నేర్పించి అందులోనూ ఉద్యోగ, ఉపాధి వారికి మరియు వారికి సముచిత స్థానం కల్పించి ఆర్థిక బరోసా ఇస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ ఓఎస్డీ శాంత, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వాసుచంద్ర డెప్యూటీ కమిషనర్ రవీందర్ , మెప్మా పీడీ భద్రునయక్ , ఓఎస్డీ నవీన్, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**పర్వతగిరి,నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండల లో చింతనెక్కొండ మాజి ఎంపీటీసీ జాటోత్ విక్రమ్ నాయక్ గుండె పోటుతో మరణించగా వారి పార్థీవదేహానికి పులా మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చిన వర్ధన్నపేట మాజి శాసన సభ్యులు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ . వారితో పర్వతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కుడికాలు శ్రీధర్,మండల ఉపాధ్యక్షుడు వినోద్,బత్తిని దేవేందర్,కట్ట భద్రయ్య,చంద్రయ్య, రాములు,సతీష్, రవి, బిజెపి మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి జీవితంలో పదోన్నతులు,బదిలీలు సహజం



**పర్వతగిరి,నేటిధాత్రి:** వరంగల్ రూరల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో పర్వత గిరి మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో పని చేసే సీనియర్ అసిస్టెంట్ భవాని పదోన్నతి పై సంగెం మండల ప్రజా పరిషద్ కార్యాలయానికి సూపరింటెండెంట్ గా వెళ్ళటంతో వీడ్కోలు సమావేశం నిర్వహించటం జరిగింది. ఎంపీపీ లునావత్ కమల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఓ చక్రాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో పదోన్నతులు,బదిలీలు సహజం అని అన్నారు.ఎక్కడైనా తమ విధ్యుక్త ధర్మాన్ని అనుసరించి విధులు నిర్వర్తించాలని అన్నారు.ఉద్యోగులు మరియు ప్రజా ప్రతినిధులు భవానితో పని చేసిన విషయాలను గుర్తు చేసుకున్నారు.వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ లుణవత్ కమల ,ఎంపీటీసీలు,మాజీ ఎంపీపీ (ప్రస్తుత గ్రంథాలయ బోర్డు డైరెక్టర్) ,మాజీ జెడ్పీటీసీ, ఎం పి ఓ ఏ పీ ఓ కార్యదర్శులు,మండల ప్రజా పరిషద్ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## నట్టల మందు పంపిణీ



**వరంగల్, నేటిధాత్రి:** రాచమల్ల వాడలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జాతీయ నీలి పురుగుల వారోత్సవాలుగవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో నట్టల మందు పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు మాట్లాడుతూ పిల్లలకు డాక్టర్ చెప్పినట్టు టాబ్లెట్స్ తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు అలాగే పిల్లలకు మంచి పోషక ఆహారం పెట్టడం వలన అనారోగ్యం పాలు కాకుండా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ మౌనిక మాట్లాడుతూ ఒకటి నుండి తొమ్మిది సంవత్సరాల వరకు పిల్లలకు తప్పనిసరిగా టాబ్లెట్ ను వేయాలని వారు అన్నారు తల్లులు పిల్లలకు మంచి ఆరోగ్యకరమైన పోషక ఆహారాలు ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులపై మండల సభ మండిపాటు

- మిషన్ భగీరథ పనులపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి
- వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధుల ఆవేదనలు.
- మండల సమస్యలపై ఉన్నత అధికారులను నివేదికలు అందజేస్తాం
- ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్
- సమస్యల వలయంలో దుగ్గొండి మండలం
- ముగిసిన మండల సర్వ సభ్య సమావేశంల





**దుగ్గొండి, నేటిధాత్రి:** మండలం సమస్యల వలయంగా నిలిచిపోయింది. విద్యుత్ సమస్యలు గ్రామగ్రామాన ఉండడంతో మరోవైపు జనరల్ బాడీ మీటింగ్ కు విద్యుత్ శాఖ కు సంబంధించిన రెండు సబ్ స్టేషన్ ల ఏఈ లు హాజరుకాకపోవడంతో పట్ల విద్యుత్ శాఖ అధికారులపై మండల సర్వసభ్య సమావేశం మండిపడింది. కోట్లాది రూపాయలు వెచ్చించి ఇంటింటికి మంచినీటి పథకాలు ప్రవేశపెట్టగా అనుకున్న స్థాయిలో పనులు జరగక మంచినీరు అందకపోవడం పట్ల మిషన్ భగీరథ నిర్వహణ పట్ల ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. దుగ్గొండి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం సభ సభ్యుల సమావేశం ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య అధ్యక్షతన జరిగింది. మండలంలోని పలు శాఖల అధికారులు సర్వసభ్య సమావేశంలో చేసిన పనుల పట్ల వివరించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల లో విద్యుత్ సమస్యలు పేరుకుపోయాయి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే నేటికీ స్పందించకుండా వ్యవహరిస్తున్నారని తిమ్మంపేట, ముద్దునూరు సర్పంచులు విద్యాసాగర్ గౌడ్, రేవూరి సురేందర్ రెడ్డి తెలుపగా చలపర్తి గ్రామంలో ప్రజా సమస్యల పట్ల విద్యుత్ శాఖ అధికారి దురుసుగా ప్రవర్తిస్తూ గ్రామ అభివృద్ధిని కుంటి పర్స్ ఉన్నారని గతంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సాక్షిగా తెలుపగా గా ఆయన మాపై వ్యక్తిగత కక్ష సాధింపుతో జరిమానాలు విధిస్తూ పోలీస్ కేసులు పాలు చేశారని చలపర్తి సర్పంచ్ ముదురుకోల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు గ్రామ పంచాయతీల సర్పంచ్లు, ఎంపీటీసీలు పలువురు సొసైటీ చైర్మన్ విద్యుత్ శాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి విద్యుత్శాఖ అధికారులు హాజరు కాకపోవడం పై సర్పంచులు ఎంపీటీసీలు ఆధ్వర్యంలో వారిపై చర్యలు తీసుకొని వారి స్థానంలో కొత్త అధికారులను నియమించాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దుగ్గొండి మండలం లో సుమారు ఆరు వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు వేస్తున్న సందర్భంలో రైతుల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులు లేక సరైన అవగాహన కలిపించక పోవడం వలన నష్టం జరుగుతున్నదని మండలానికి శాశ్వత అధికారులను నియమించాలని కోరుతూ ఎంపీటీసీలు తీర్మానం ప్రవేశ పెట్టారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి అభివృద్ధి కోసం ఎస్ టి ఓ కార్యాలయంలో బిల్లుల చెల్లింపు అధికారుల నిర్లక్ష్యం వలన గత రెండు నెలలుగా జాప్యం జరుగుతుందని కార్యాలయంలో లంచాలు ఇచ్చిన వారికి చెక్కులు విడుదల అవుతున్నాయని తిమ్మంపేట సర్పంచ్ విద్యాసాగర్ గౌడ్ ఆరోపించారు. ముద్దునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కేశవపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దూరంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య సేవలు అందించాలని సర్పంచ్ కోరారు. దుగ్గొండి మండల కేంద్రం నుండి గిర్నిబావి వరకు అర్ అండ్ బి ప్రమాదకరంగా మారిందని సమాచారం అందించిన కూడా సంబంధిత అధికారి పట్టించుకోవడంలేదని నాచినపల్లి పిఎసిఎస్ చైర్మన్ రాజేశ్వరరావు తెలిపారు. ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి %వ% ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో శానిటేషన్ చేయాలని,చిన్నారులకు తొందరగా వైరస్ సోకి వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో శానిటేషన్ చేయాలని ఆదేశాలు జారీచేశారు. మండల సర్వ సభ్య సమావేశంలో తెలిపిన అన్ని అంశాలను జిల్లా ఉన్నత అధికారులకు పంపుతామని ఎంపీడీఓ ప్రజాప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఎంపీడీఓ కార్యాలయంలో విద్యుత్ సమస్య ఉన్నదని సంబంధిత అధికారికి తెలుపుతే పట్టించుకోకుండా నిర్లక్ష్య దోరణిలో నాకే విద్దూరంగా సమాధానం చెప్పారని ఎంపీడీఓ కృష్ణ ప్రసాద్ సమావేశంలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. జి ఓ నంబర్ 70 ప్రకారంగా ప్రతి అధికారి మండల సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలని లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఎంపీవో శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ దుగ్గొండి మండలం లో 16 గ్రామ పంచాయతీలు ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు సాధించారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజ్ కుమార్ , మండల వ్యవసాయ శాఖ అధికారి దయాకర్, పశు సంవర్ధక శాఖ అధికారి రామ్మూర్తి, పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్ ఐ ఆనంద్ కుమార్, వైద్యాధికారులు క్రాంతి, స్వప్న, ఆర్ డబ్ల్యుఎస్ ఎఇ లు మౌనిక, సతీష్, ఎంఈఓ సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ ఊరటి మైపాల్ రెడ్డి, రాజేశ్వర్ రావు, ఎంపీటీసీలు కుమారస్వామి, లావణ్య, సర్పంచులు బొమ్మగాని ఊర్మిళ, తోకల మంజుల, కూస మమత, రాజేశ్వర్ రావు లతో పాటు సర్పంచ్, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగిల్ విండో ఛైర్మెన్ జన్మదిన వేడుకలు

### ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : మేన్నేని రాజనరసింగరావు



**కొడిమ్యాల,నేటిధాత్రి:** మండలాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని కొడిమ్యాల సింగిల్విండో ఛైర్మెన్, మేన్నేని రాజనర్సింగ రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రాజనర్సింగ రావు పుట్టిన రోజు వేడుకలను ఆత్మీయ అభిమానులు భారీ ఎత్తున నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్య అతిధిగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ హాజరయ్యి రాజనర్సింగరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజనర్సింగరావు మాట్లాడుతూ కొడిమ్యాల మండలాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పుణుగోటి కృష్ణారావు, వైస్ ఎంపిపి పర్లపెల్లి ప్రసాద్, తిర్మలాపూర్ సర్పంచ్ గంగుల పద్మ-మల్లేష్ యాదవ్, ఎంపిటిసి బసనవేని మహేష్,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఎస్సిసెల్ అధ్యక్షులు నెరేళ్ల మహేష్, కొలకాని సత్యం, సీనియర్ నాయకులు గుండు రాజ్ కుమార్,అనుమాండ్ల అజయ్ రెడ్డి, కత్తి నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి సల్లంగా చూడు తల్లి



**దామెర, నేటిధాత్రి:** మండల కేంద్రంలో, బుధవారం పోచమ్మ బోనాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు, ప్రతిఏటా శ్రావణంలో పోచమ్మ తల్లి కి బోటు,బోనం, పట్టు వస్త్రాలు , సమర్పించడం , మన తెలంగాణలో సాంప్రదాయంగా వస్తున్న పద్ధతి కనుక, ప్రతి ఒక్కరు శ్రావణంలో పోచమ్మ బోనాల ను ప్రతి గ్రామ,గ్రామాన ఘనంగా నిర్వహిస్తారు, పోచమ్మ తల్లికి గుడిలో అన్ని సమర్పించి పిల్లాపాపలతో, పాడిపంటలను, చల్లగా చూడాలని, కొబ్బరికాయలు, కోళ్లు, గొర్రెలతో, బోనం తో, ప్రతి ఒక్కరు మొక్కులు చెల్లించు కుంటున్నారు,

## విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ, సంఘం మహిళ ప్రచార కార్యదర్శిగా హైమావతి



సుబేదారి (వరంగల్ అర్బన్) నేటిధాత్రి: తెలంగాణ విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామానికి చెందిన ఓదెలా హైమావతి నియమితులయ్యారు . తెలంగాణ విశ్వకర్మ, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోజు బిక్షపతి ఈ మేరకు ఈ మేరకు బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఓదెలా హైమావతి పేర్కొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో జిపి కార్మికుడి ఆత్మహత్య



**చెన్నారావుపేట,నేటిధాత్రి:** ఆర్థిక ఇబ్బందులతో జిపి కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామ శివారు కట్టయ్య పల్లెలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన ముగులాజి రాజు(45) జిపి కార్మికుడిగా పని చేస్తున్నాడు. అంతేకాక వడ్రంగి పని చేస్తూ జీవనం సాగించేవాడు. పనులు లేక పోవడంతో కుటుంబ పోషణ గడవడం కష్టంగా మారింది. దీంతో ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపం చెంది మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య అనిత, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుని భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైనీ ఎస్సై ప్రేమానంద్ తెలిపారు.

# తల వంచేది లేదు..!
# తిరిగి చూసేదిలేదు..!

## నిఖార్సైన వార్తల ప్రయాణంలో
## ప్రజల పక్షాన ఇక మునుముందుకే...

www.netidhatri.com

నిఖార్సయిన వార్తల నిజరూపం

నేటిధాత్రి

Webportal You Tube

త్వరలో..

## ఇక మన నేటిధాత్రి 24X7
## యూట్యూబ్‌లో లైవ్ వీక్షించవచ్చు

## రెండు తెలుగు రాష్ట్రాల్లో...

అన్ని జిల్లా కేంద్రాల నుండి మరియు మండలాల వారిగా నేటిధాత్రి లో పని చేయుటకు అనుభవం కలిగిన రిపోర్టర్‌లు కావలెను.

మీ పూర్తి వివరాలతో ధరఖాస్తు ఈ క్రింది మెయిల్ ఐడికి పంపిచగలరు.



KATTA RAGHAVENDAR RAO
Chairman & Managing Director

## NETIDHATRI
TELUGU DAILY NEWS PAPER

## SHAKTI TELIVISION BROADCASTING INDIA PVT. LTD.,

Head Office :- Plot No. B-105, Varad Vinayak CHS, Sector - 50, Seawoods, Nerul West, Navi Mumbai, Tal-Nerul (Thane-Zone) - 400706.

Branch Office :- Somajiguda, Khairathabad Circle, Hyderabad
Cell : 8297779999, 9908658888

# hrnetidhatri@gmail.com

# ఘాటైన మేలు...



హైదరాబాద్ : దైనందిన ఆహారపదార్థాల తయారీలో అల్లం ఉపయోగించడం సర్వసాధారణం. ఇందులోనూ టీ అలవాటున్నవారు ఈ చలి కాలంలో అల్లంతో చేసిన టీ తాగేందుకు ఎక్కువగా ఇష్టపడుతుంటారు. అల్లం ఉపయోగించడం వల్ల చలికాలంలో రొంప పట్టదు. అంతే కాదు అల్లం వల్ల చర్మం, జుట్టుకు కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం... తలలో చుండ్రు సమస్య సాధారణంగా వస్తుంటుంది. ఎన్ని రకాల షాంపూలు వాడినా ఉపశమనం దొరకదు. కొంతమంది ఎక్కువ ఖర్చు పెట్టి పార్లర్లకు వెళ్ళి చికిత్సలు చేయించుకుంటారు. కానీ వాటి స్థానంలో అల్లం బాగా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే యాంటీమోక్రోబియల్ లక్షణాలు చుండ్రును నివారిస్తుంది. అల్లంలో ఉండే మెగ్నీషియం, పొటాషియం, ఫాస్ఫరస్ వంటివి జుట్టుకు పోషణను అందించి, జుట్టు రాలడాన్ని అరికడుతుంది. - పొడిగా మారిన జుట్టు పెళుసుగా మారి సులువుగా తెగిపోతుంది. ఇలాంటప్పుడు అల్లం సహజమైన కండీషనర్‌గా పనిచేసి జుట్టు తెగిపోవడాన్ని అరికడుతుంది. ఇది జట్టులోని తేమను కోల్పోనివ్వదు. అల్లంలో ఉండే కొవ్వు ఆమ్లాలు జుట్టుకు పోషణను అందించి ఆరోగ్యంగా, బలంగా మారుస్తాయి. ఇందులో ఉండే ''జింజెరాల్'' రక్తనాళాలను విశ్రాంత పరచి రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది. ఇది కేశాలకు అవసరమైన పోషణను అందించి జుట్టును పెరిగేట్టు చేస్తుంది. హెయిర్ మాస్క్ తయారు చేసుకునే విధానంటేబుల్ స్పూన్ తురిమిన అల్లంను చిన్న గిన్నెలో తీసుకుని దానికి కొబ్బరినూనె చేర్చి బాగా కలపాలి. ఐదునిమిషాలు ఆగి, జుట్టును పాయలుగా విడదీస్తూ మొత్తం పట్టేలా తలకు రాయాలి. ఐదు నిమిషాలు పాటు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఆశించిన ఫలితాన్ని పొందవచ్చు. తురిమిన అల్లం 2 టేబుల్ స్పూన్లు తీసుకుని దీనిలో కొద్దిగా నిమ్మరసం, నువ్వులనూనె చేర్చి బాగా కలపాలి. దీన్ని ఐదు నిమిషాలు పాటు జుట్టుకు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత జుట్టును షాంపూ ఉపయపోగించి చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే మంచింది. టేబుల్ స్పూన్ల తురిమిన అల్లం, టేబుల్ స్పూన్ తురిమిన దోసకాయ, 1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనె 1 టేబుల్ స్పూన్ తులసి నూనె ఒకదాని తరువాత ఒకటి వేసి మిశ్రమాన్ని తయారు చేయాలి. ఐదు నిమిషాలు ఆగి జుట్టుకు పట్టించాలి. ఐదు నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. అరగంట తరువాత చల్లని నీటితో షాంపూను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. దోసకాయలో ఉండే విటమిన్ ఎ, సిలికా, సల్ఫర్ జుట్టు రాలడాన్ని అరికట్టి ఎదుగుదలకు సహకరిస్తాయి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే మంచిది.

# మటుమాయం...



హైదరాబాద్ : సాధారణంగా మన శరీర తత్వాన్ని బట్టి, తినే ఆహారాన్ని బట్టి, సూర్యరశ్మి చర్మంపై ఎక్కువుగా పడటం వలన మొటిమలు వస్తూ ఉంటాయి. ఇవి ఎంతో ఇబ్బందిని కలిగిస్తాయి. ముఖముపై నల్ల మచ్చలు ఏర్పడుతుంటాయి. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు చర్మానికి సన్ స్క్రీన్ లోషన్స్ అప్లై చేయడం మంచిది. అలాగే కొన్ని గృహ చిట్కాలను పాటించడం వల్ల మొటిమల నుంచి విముక్తి పొందవచ్చు అవి ఏమిటో చూద్దాం. ఒక టమాటా తీసుకొని పేస్టు చేసి టేబుల్ స్పూన్ నిమ్మరసం వేసి బాగా మిక్స్ చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తరువాత వేడి నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయాలి. కలబంద గుజ్జుని తీసి 5 నిమిషముల పాటు ఎండపెట్టాలి. తరువాత దానిలో ఎండిన నిమ్మపండు రసాన్ని 5-6 చుక్కలు కలపాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి 15 నిమిషముల తరువాత నీటితో కడగాలి. ఒక ఉల్లిపాయను తీసుకొని ముక్కలుగా కట్ చేసి, మిక్సర్ సహాయంతో పేస్టు చేయాలి. తరువాత ఆ పేస్టు నుంచి నీటిని వడపోసి పిప్పిని మాత్రమే ముఖానికి అప్లై చేసి కొన్ని నిమిషముల తరువాత ముఖాన్ని నీటితో కడగాలి. ఇలా వారానికి 3సార్లు చొప్పున చేయడం వలన ముఖంపై మచ్చలు తొలగిపోయి కాంతివంతంగా మారుతుంది.రెండు టేబుల్ స్పూన్ల గంధపు పొడిని తీసుకొని సరిపడే గులాబీ నీటిని కలిపి పేస్టు తయారు చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి ఎండిన తరువాత నీటితో కడగాలి. ఇది చర్మానికి మంచి మెరుపును ఇస్తుంది చిటికెడు పసుపు తీసుకుని దానిలో నిమ్మరసాన్ని కలిపి పేస్టు తయారు చేయాలి. ఆ పేస్టుని ముఖానికి అప్లై చేసి నీటితో కడగాలి. దీని వల్ల ముఖముపై మచ్చలు తొలగిపోతాయి.

# మార్గాలు అన్వేషించాలి



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): కొంతమంది యువకులు జీవితంలో ఏదో సాధించాలని ముందుకు నడుస్తుంటారు. మరికొందరు జీవితంలో ఏది దొరికితే దానితోనే సంతృప్తిని పొందుతుంటారు. మరికొందరు వీటికి భిన్నంగా చేస్తున్న పనిలోనూ, ఉద్యోగంలోనూ ఉన్నత స్థానాన్ని పొందాలని అనుకుంటుంటారు. ఏ రంగంలోవారైనా సరే.. అందులో తమదైన విజయాన్ని సాధించాలనే తపన ప్రతిఒక్కరిలో వుంటుంది. అయితే తపన ఉంటే చాలదు. విజయం కోసం కొన్ని మార్గాలు అన్వేషించాలి. విజయాన్ని సొంతం చేసుకోవడం ఎలా అన్నది పెద్ద ప్రశ్న. దానికి సమాధానమే ఈ చిన్న వ్యాసం... చేస్తున్న ఉద్యోగాలలో మంచి విజయాలను సాధించాలంటే ముందుగా మనలో కృషి, పట్టుదల, ఏకాగ్రత ఎంతో అవసరం. వాటితోపాటు సానుకూల దృక్పథం, తగిన నైపుణ్యాన్ని చూపించుకోగలిగితే అందుకోలేనంత ఎత్తుకు సైతం సులభంగా ఎదిగిపోవచ్చు. సమయానుకూలంగా మనల్ని మనం మార్చుకుంటూ.. మన ఆలోచనలను గమనించుకుంటూ.. కొత్త తరానికి అనుగుణంగా కొత్త విధానాలను అలవాటు చేసుకుంటూ వీలుగా మలుచుకోవాలి. అప్పుడే మనం విజయంవైపు నడవగలుగుతాము. నిరాశ చెందకుండా... కొంతమంది జీవితంలో ఏదీ సాధించలేక ఎల్లప్పుడూ ఓటమికి గురవుతుంటారు. అటువంటి సమయాల్లో నిరాశపడకుండా మన ఓటమికి గల కారణాలను లెక్కవేసుకోవాలి. దానిలో వున్న లోపాలను సవరించుకుని, దానికి తగ్గట్టుగా కొన్ని మంచి సలహాలను జోడించుకుంటే విజయం తప్పకుండా వరిస్తుంది. ముందుగా మీరు చేస్తున్న రంగంలో మీకు మీరుగానే వుండాలి. ఇతరులు ఏదో అనుకుంటున్నారని, వారు చెప్పిన విధంగా మన జీవన శైలిని మార్చుకోవడం అంత మంచిది కాదు. మీకు మీరుగా వుంటూ.. మీలో వున్న నైపుణ్యాన్ని వ్యక్తపరుచుకునేందుకు ముందుకు సాగిపోవాలి. ఇతరులు లేదా సహోద్యోగుల మాటలు విని కష్టాలు కొని తెచ్చుకోవద్దు. మనదైన ఆలోచన దృక్పథంలో ముందడుగు వేస్తేనే విజయం మన వెనకే వస్తుంది. మీరు ఏ రంగంలో అయితే పనిచేస్తున్నారో ఆ రంగంలో మీరు చేస్తున్న పనిలోనే వైవిద్యాన్ని ప్రదర్శించడానికి ప్రయత్నాలు చేయండి. అప్పుడే మీ పేరు ఆ రంగంలో ఒక బ్రాండ్ గా మారిపోతుంది. తమదైన ప్రత్యేకతను చూపించుకుంటూ ముందుకు సాగిపోతే.. ప్రతి ఒక్క పనిలోనూ మీ పేరే ఒక బ్రాండ్ గా నిలిచిపోతుంది. ఇలా చేస్తే మీరు ఎందులోనైనా మంచి విజయాలను సాధిస్తారు. మీరు చేస్తున్న పని ఇతరులకు నచ్చుతుందా లేదా అన్న విషయం గురించి అనవసరంగా ఆలోచించుకుంటూ సమయాన్ని వృథా చేసుకోకండి.

ముందుగా ఆ పని మీకు నచ్చుతుందా ? లేదా ? అన్న దానిపై మీ సమయాన్ని కేటాయించండి. ఒకవేళ మీరు చేసే పని ఎవరికైనా నచ్చకపోతే వారితోనే అందులో వున్న లోపాల గురించి అడిగి తెలుసుకోండి.. లేదా సున్నితంగా వారిని తిరస్కరించండి.. లేదా మీకై మీరే ఆ తప్పులను సరిదిద్దుకోవడానికి ప్రయత్నించండి. మీరు చేస్తున్న పనిలో మీకేమైనా కష్టంగా అనిపిస్తే.. అందుకు మీకు సహకరించేవారిని ఎంచుకోండి. అందులో వున్న లోటుపాట్ల గురించి వారితో అడిగి తెలుసుకోవడానికి ప్రయత్నించండి. దాంతో మీరు ప్రశాంతంగా మీ నిధులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించుకోవచ్చు.

# అదెలాగంటే...



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్):మహిళలు నిద్ర లేచింది మొదలు ఇంట్లో పనులతో బిజీ అయిపోతారు. ఇంటి పనులు, వంట పనులతో పాటు పిల్లలను రెడీ చేయడం, అందరికీ అన్నీ అందించడంలో నిమగమవుతారు. ఆకలి వేస్తున్నా పనుల ఒత్తిడితో తినేందుకు సమయం ఉండదు. అల్పాహార విషయంలో జాప్యం ఏర్పడుతుంది. లేదంటే ఏదో కొంచెం తిన్నామనిపిస్తుంటారు. కొందరైతే కేవలం టీ తో సరిపెట్టుకుంటారు. మరి కొందరైతే నేరుగా మధ్యాహ్నం భోజనం చేస్తారు. ఉద్యోగం చేసే మహిళలకైతే ఈ సమస్య మరీ ఎక్కువగా. ఉదయం తీసుకునే అల్పాహారం ఎంత ఆరోగ్యకరమైనదైతే రోజు అంత ఉత్సాహంగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. అదెలాగంటే... అల్పాహారం తీసుకోవడం ద్వారా వాటి నుంచి వచ్చే శక్తి రోజువారి పనులు సక్రమంగా సాగుతాయి. ఏ విషయమైన సరిగా ఆలోచించగలుగుతాం. ఆరోగ్యవంతమైన అల్పాహారం వల్ల మంచి జీవన విధానం అలవడుతుంది. ఈ విషయంలో జాప్యం ఏర్పడితే శరీరానికి అవసరమైన పోషకాలలో లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా పిల్లలకు సరైన పోషకాహారం పెట్టకపోతే వారి ఎదుగుదలలో మార్పులు చోటుచేసుకుంటాయి. పెద్దయ్యే కొద్ది వారి జీవన విధానంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటాయి. సాధారణంగా ఉదయం లేవగానే రక్తంలో షుగర్ లెవెల్స్ తక్కువ స్థాయిలో ఉంటాయి. అందుకే నిద్ర లేవగానే బుర్ర పనిచేయదు. కాస్త టీ లేదా కాఫీ తాగితే పనులు మొదలు పెట్టవచ్చని చెబుతుంటారు. కానీ వాటికి బదులు అల్పాహారం తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. జీర్ణక్రియ సక్రమంగా పనిచేస్తుంది. సరైన జీర్ణ వ్యవస్థ లేకుంటే ఆరోగ్యవంతంగా లేనట్టే. సరైన ఆరోగ్యం లేకుంటే పనిపై శ్రద్ధ తగ్గుతుంది. పనిపై తగిన శ్రద్ధ పెట్టాలంటే అల్పాహారం తప్పనిసరి. అల్పాహారం అంటే ఏదోకటి తినేస్తే సరిపోదు. పండ్లు, కూరగాయలు అందులో భాగం చేసుకోవాలి. ఇది బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది. పీచు పదార్థాలు ఎక్కువసేపు పొట్ట నిండిన అనుభూతిని కలిగిస్తాయి. స్నాక్స్ వంటి వాటి జోలికి పోకుండా చేస్తుంది.

# కేన్సర్, గుండెజబ్బులకు "విటమిన్ డి" పనిచేయదు




హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): విటమిన్ డి కోసం ప్రత్యామ్నాయంగా వాడే పిల్స్ తో ఉపయోగం లేదని... ఆ పేరుతో విలువైన ధనాన్ని, మానసిక ప్రశాంతతను కోల్పోరాదని నిపుణులు హితవు పలుకుతున్నారు. ముఖ్యంగా భారతీయుల విషయంలో విటమిన్ డి లోపంపై అసలు అధ్యయనాలే జరగలేదని, పాశ్చాత్య దేశాల్లో జరిగిన శ్యాంపిల్ స్టడీస్ నే ఇండియాలోని పేషెంట్లకు కూడా అన్వయింపజేస్తూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నారని వారంటున్నారు. విటమిన్ డి సూర్యకాంతిలో సహజంగా లభిస్తుంది. అయితే అర్బన్ ఏరియాల్లో సూర్యకాంతికి దూరంగా ఉండేవారు కృత్రిమంగా పిల్స్ లేదా చేపనూనె (ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ కోసం) ను వాడుతారు. అయితే విటమిన్ డి లోపించిందన్న పేరుతో గుండెజబ్బులు, కేన్సర్ వంటి వ్యాధులు నిరోధించుకునేందుకు వాడే పిల్స్ తో ఎలాంటి ఉపయోగం లేదని ఆనందరాజా అనే కార్డియాలజిస్ట్ కరాఖండిగా చెబుతున్నారు. ఈయన ఢిల్లీలోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో 18 ఏళ్ల పాటు పని చేశారు. ఆ తరువాత ఇప్పుడు పాండిచ్చేరిలో సొంత క్లినిక్ నిర్వహిస్తున్నారు.చాలా మంది హర్ట్ పేషెంట్స్ కు విటమిన్ డి లోపం ఉందని, అయితే ఆ లోపంతోనే గుండెజబ్బులు వస్తున్నాయని మాత్రం ఆయన చెప్పడం లేదు. దీనిమీద ఐదేళ్లుగా సుదీర్ఘమైన ఓ అధ్యయనం జరుగుతోంది.

ఆ వివరాలు న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ అనే హెల్త్ మేగజైన్లో అచ్చయ్యాయి. విటమిన్ డి, ఒమేగా ఫ్యాటీ యాసిడ్స్ ఎలా పనిచేస్తాయనే విషయంలో దాదాపు 26 వేల మంది మీద అధ్యయనం చేశారు. అందులో తేలిందేమంటే.. విటమిన్ డి పిల్స్.. కేవలం మానసిక సంతృప్తినిచ్చేవే (ప్లాసిబో) తప్ప అది కేన్సర్, గుండెజబ్బుల విషయంలో వర్క్ చేస్తుందని నిర్ధారణ కాలేదు. చేపనూనెలో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ విషయంలో కూడా ఇదే తేలింది. అయినప్పటికీ విటమిన్ డి సప్లిమెంట్స్ ను డాక్టర్లందరూ పెద్దఎత్తున ప్రిస్క్రైబ్ చేస్తున్నారు. ఈ వ్యాపారం 2020 నాటికి 2.5 బిలియన్ డాలర్లకు చేరుతుందని హెల్త్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. 2014 తో పోలిస్తే ఇది ఆనాటికి 11 శాతం పెరుగుతుందంటున్నారు. అంటే నిర్ధారణ కాని అంశం మీద ఎన్ని కోట్ల రూపాయలు మనం తగలేస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. అమెరికా అధ్యయనాలు, చైనాలో జరిగిన అధ్యయనాలు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తుండడం విశేషం.

అయితే దీన్ని భారత్ కు ఎలా అన్వయించుకోవాలనే విషయంలో భారత వైద్యులకు అసలు అవగాహనే లేదు. అసలు టెస్ట్ రిజల్ట్స్ ని ఎలా నిర్ధారించుకోవాలి, ఆ రిపోర్టును ఎలా నిర్వచించుకోవాలో మనవాళ్లకు అవగాహన లేదంటున్నారు. ఇండియాలో రెండేళ్ల క్రితం క్లినికల్ బేస్డ్ స్టడీ ఒకటి జరిగింది. 26 వేల పైగా పేషెంట్ల హెల్త్ రిపోర్టులు చెక్ చేస్తే.. వారిలో 93 శాతం మందికి విటమిన్ డి లోపం ఉన్నట్టు గుర్తించారు. ఆ ఒక్క లోపం మినహా వారి ఆరోగ్యంలో మరెలాంటి సమస్యలూ కనిపించలేదు. అంటే ఇండియాలో విటమిన్ డి లోపం, ఇతర సీరియస్ జబ్బుల మధ్య ఉన్న సంబంధంపై అసలు అధ్యయనాలు జరగలేదు. అయితే ఇలాంటి అధ్యయనాలు మన పక్కనే ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్ లలో జరగడం విశేషం. ఇక మనవాళ్లు మాత్రం పాశ్చాత్య దేశాల్లోని డాటా తెప్పించుకునే మన పేషెంట్స్ ను ట్రీట్ చేస్తున్నారు తప్ప.. ఇక్కడి గాలి, వెలుతురు, వెలుతురులో మనవాళ్లు ఉండే సమయం, ఆహార అలవాట్లు.. వంటివాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. పాశ్చాత్య రిపోర్టుల మీదనే ఆధారపడి ప్రిస్క్రిప్షన్ రాయడం, ట్రీట్ మెంట్ ఇవ్వడం చేస్తున్నారు. ఫైనల్ గా మనవాళ్లు చెబుతున్నదేంటంటే.. అన్ని విటమిన్లతో మానవ శరీరానికి లాభం ఉన్నట్టే విటమిన్ డి తో కూడా ఉంది. దానివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అంతే కానీ.. ప్రత్యేకంగా గుండెజబ్బుల విషయంలో దానికి సంబంధం ఉందన్నది రుజువు కాలేదు. అయితే ఇండియన్ విటమిన్ డి లెవల్ డాటా ప్రకారం.. మనవాళ్లంతా విటమిన్ డి లోపంతోనే ఉన్నారు. ఔట్ డోర్లలో పని చేసేవారికి కూడా ఇది వర్తిస్తుంది. దీన్నిబట్టి డార్కర్ స్కిన్ ఉన్నవాళ్లు (ఇండియన్స్) సూర్యరశ్మిలో ఉన్నా విటమిన్ డి ని అందుకోలేకపోతున్నారని, పాశ్చాత్య దేశాల్లోని ఫెయిర్ కలర్ ప్రజల కన్నా నలుపు చాయలో ఉండే ఇండియన్స్ కి విటమిన్ డి అవసరం అంతగా లేదన్న అంచనాకు వచ్చేశారు.

ఇక నొప్పులు, అలసట వంటి సమస్యలకు విటమిన్ డి తో సంబంధం లేదని, అందుకు ఎముకల సాంద్రత తక్కువగా ఉండడమే కారణమై ఉంటుంది అంచనా వేస్తున్నారు. కాబట్టి విటమిన్ డి పిల్స్ ను వాడాల్సిన అవసరం లేదని వారు ఘంటాపథంగా సూచిస్తున్నారు.

# చర్మ రక్షణతో పాటు..



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్):చలికాలంలో చర్మం రక్షణకు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటారో.. అదే విధంగా కేశ రక్షణకూ అంతే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే.. ఈ కాలంలో అనారోగ్య సమస్యల కారణంగా జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. దాంతో పాటు పొడిబారుతుంటుంది. అందుకు రకరకాల షాంపూలు, నూనెను వాడుతుంటారు. వీటిని వాడడం వలన ఎలాంటి ఫలితాలు ఉండవు. కాబట్టి ఇంట్లో సహజసిద్ధమైన పదార్థాలతో కేశ రక్షణ ఎలా చేయాలో చూద్దాం... చాలామంది తలస్నానం చేసిన తరువాత కేశాలను వివిధ రకాలుగా కొప్పు వేస్తుంటారు. ఇలా చేసినప్పుడు జుట్టు బిగుతుగా ఉంటుంది. దాంతో జుట్టు రాలే సమస్య అధికంగా ఉంటుంది. జుట్టు చిట్లే అవకాశాలున్నాయి. అంతేకాకుండా తలనొప్పి వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. కనుక కొప్పులను వేయడం మానేయండి. కొప్పుకు బదులుగా జడ వేసుకుంటే మంచిది. ఈ కాలంలో రోజూ తలస్నానం చేయడం వలన వెంట్రుకలకు పోషణనిచ్చే సహజ నూనెలు తొలగిపోయి జుట్టు బలహీనంగా, జీవం కోల్పోయినట్టుగా కనిపిస్తుంది. కనుక వారంలో రెండుసార్లు జుట్టును శుభ్రం చేయడం మంచిది. షాంపూతో తలస్నానం చేసిన తరువాత జుట్టుకు కండిషినింగ్ తప్పనిసరిగా చేయాలి. కండిషినింగ్ చేస్తే వెంట్రుకలు అంతగా పొడిబారవు. వారంలో ఓసారి గోరువెచ్చటి కొబ్బరి నూనెతో లేదా బాదం నూనెతో తలకు మర్దన చేసుకోవాలి. దీంతో తల భాగంలో రక్తప్రసరణ బాగా జరుగుతుంది. జుట్టుకు కావలసిన పోషకాలు కూడా అందుతాయి. దాంతో జుట్టు పొడిబారడం తగ్గి చుండ్రు సమస్య పోతుంది. తడి జుట్టును ట్రిమ్ చేస్తే జుట్టు దృఢత్వాన్ని కోల్పోతుంది. అందువలన ట్రిమ్మింగ్ చేయకండి..

# పంప్‌కిన్‌తో ఐస్‌క్రీమా.. ఎలా చేయాలో చూద్దాం.



హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్):గుమ్మడి కాయ ఆరోగ్యానికి చాలా మంచిది. పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుతుంది. గొంతునొప్పిగా గుమ్మడి కాయ జ్యూస్‌లా చేసుకుని తీసుకుంటే ఫలితం ఉంటుంది. అలాకాకుంటే.. ఐస్‌క్రీమ్ కూడా తీసుకోవచ్చు.. మరి పంప్‌కిన్ ఐస్‌క్రీమ్ ఎలా చేయాలో చూద్దాం..కావలసిన పదార్థాలు:గుమ్మడి గుజ్జు - 2 స్పూన్స్అరటిపండు - 1వెనీలా ఎక్స్‌ట్రాక్ట్ - ఒకటిన్నర స్పూన్మాపిల్ ఎక్స్‌ట్రాక్ట్ - ఒకటిన్నర స్పూన్చాక్లెట్ చిప్స్ - పావుకప్పుతేనె - కొద్దిగా.తయారీ విధానం:ముందుగా బ్లెండర్‌లో గుమ్మడి గుజ్జు, అరటిపండు, తేనె, వెనీలా, మాపిల్ ఎక్స్‌ట్రాక్ట్ వేసి బాగా కలిసేలా బ్లెండ్ చేయాలి. ఈ మిశ్రమం బాగా మెత్తని పేస్ట్‌లా తయారైన తరువాత అందులో చాక్లెట్ చిప్ వేసి అరగంట పాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. అంతే టేస్టీ టేస్టీ పంప్‌కిన్ ఐస్‌క్రీమ్ రెడీ.

# టేస్టీ టేస్టీ కాలీఫ్లవర్ పకోడీ.. ఎలా..?

హైదరాబాద్, (ఎ.ఎం.ఎస్): గోబీపువ్వు రోజూ ఆహారంలో చేర్చుకుంటే శరీరానికి కావలసిన పోషక విలువలు పుష్కలంగా అందుతాయి. వ్యర్థపదార్థాలను బయటకు పంపుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అధిక బరువు గలవారు గోబీ జ్యూస్ సేవిస్తే బరువు అదుపులో ఉంటుంది. ఇక పిల్లల విషయానికి వస్తే వారికి బయట దొరికే ఆహార పదార్థాలు ఎక్కువగా నచ్చుతున్నాయి. అందుకు కారణం ఇంట్లో వారికి సరైన ఆహారం లేక పోవడమే.చిన్నారులకు నచ్చే విధంగా స్నాక్స్ వంటి వంటకాలు తయారుచేసిస్తే వారు బయట ఆహారాలు భుజించడానికి ఇష్టపడరు. మరి అది ఎలా సాధ్యమని ఆలోచిస్తున్నారు.. గోబిపువ్వే. ఇది ఆకలి నియంత్రణకు చాలా మంచిది. కనుక దీనితో పకోడీలు ఎలా చేయాలో చూద్దాం.కావలసిన పదార్థాలు:కాలిఫ్లవర్ - 1మొక్కజొన్న పిండి- అరకప్పునూనె - సరిపడాఉప్పు - తగినంతకారం - సరిపడాకలర్ పొడి - కొద్దిగా.తయారీ విధానం:ముందుగా గోబీపువ్వును చిన్న చిన్నగా కట్ చేసుకోవాలి. ఆ తరువాత వేనీళ్లతో వాటిని శుభ్రం చేసుకోవాలి. ఇప్పుడు ఈ పువ్వుల్లో కొద్దిగా ఉప్పు, కారం, మొన్నజొన్న పిండి, మిరియాల పొడి, కలర్ పొడి వేసి బాగా కలుపుకోవాలి. 15 నిమిషాల పాటు అలానే ఉంచి ఆ తరువాత బాణలిలో నూనెను పోసి వేడయ్యాక వాటిని వేయించుకోవాలి. అంతే టేస్టీ అండ్ హెల్తీ కాలీఫ్లవర్ పకోడీ రెడీ.

# తాడిచెట్టుపైనుండి పడి గీత కార్మికునికి గాయాలు

**దుగ్గొండి,నేటిధాత్రి :** ప్రమాదవశాత్తు తాడిచెట్టుపైనుండి పడి గీత కార్మికునికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం ఉదయం మండలంలోని మల్లంపల్లి గ్రామం తాడి వనంలో చోటుచేసుకున్నది. మల్లంపల్లి గౌడ గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కందుల కుమారస్వామి మల్లంపల్లి తాడివనంలో తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి పోయాడు. కాలు విరుగడంతో వెంటనే గమనించిన తోటి కార్మికులు చికిత్సా నిమిత్తం నర్సంపేటలో ఆసుపత్రికి తరలించారు. నిరుపేద గీత కార్మికుడు కుమారస్వామి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కక్కెర్ల రాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం కమిటీ ఆధ్వర్యంలో బాడితున్ని పరామర్శించారు.



**బాడితున్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి..**

ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి పడి కాలు విరిగిన గీత కార్మికుడు కందుల కుమారస్వామి గౌడ్ కుటుంబాన్ని అర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు కక్కెర్ల రాజు గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోపగాని శ్రీనివాస్ గౌడ్,సభ్యులు కక్కెర్ల సుభాష్ గౌడ్, బూర దేవేందర్,గుండేబోయిన రాజబాబు గౌడ్, కక్కెర్ల సాంబమూర్తి గౌడ్, గడ్డమీడి చేరాలు, మాదారపు యుగంధర్, కక్కెర్ల ఆనందం గౌడ్,గైని రాములు గౌడ్ తో పాటు పలువురు పరామర్శించారు.

# ఘనంగా ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు

**రాయికల్(జగిత్యాలజిల్లా)నేటిధాత్రి:** బీజేవైయం నాయకుల ఆధ్వర్యం లో నిజమాబాద్ ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ అర్వింద్ సందర్భంగా రాయికల్ మండలంలోని నివేదిత వృద్ధ ఆశ్రమానికి యాభై కిలోల సన్న బియ్యం మరియు ఆశ్రమంలోని వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపేదల పెన్నిధి,యువ నాయకుడు తన ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి దాదాపు 175 మంది పసి పిల్లలను కాపాడిన ఆపద్బాంధవుడు ఎంపీ అర్వింద్ ధర్మపురి అని



అన్నారు. ఎంపీ గా ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా సమాజ సేవకుడిగా జన హృదయం లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఎంపీ ఆర్వింద్ కు ప్రజల అండా, దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షుడు బైన ప్రశాంత్,బీజేవైయం నాయకులు నత్తి లక్ష్మన్, తకళ్ల పెల్లి ప్రశాంత్, ఇరిశెట్టి రఘు,ముండల సాయి,బీజేవైయం నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ వెంకటేశ్వర్ల మృతిపట్ల సంతాపం

నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని ఆర్డబ్ల్యుఎస్ ఏఈ గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందగా విషయం తెలుసుకున్న నెక్కొండ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ ఏ ఈ వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సరోజ హరికిషన్ ,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘాన్ని సూరయ్య, మండల నాయకులు కుమారస్వామి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

**కూకట్పల్లి,నేటిధాత్రి:** డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్లో బుధవారం స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వీలైనంత త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సూర్యం,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మనోళ్ళ విట్టల్, టీ. నర్సింలు,రాములు,ఎర్రన,కశిం యాదవ్,మద్దెల రాము,తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ వాక్సినేషన్ డ్రైవ్ కు మంచి స్పందన



**మల్కాజ్గిరి (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా),నేటిధాత్రి:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని బుధవారం గౌతమ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ లో మొబైల్ వాక్సినేషన్ డ్రైవ్ ను జిహెచ్ఎంసి కమిషనర్ దశరథ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ మొబైల్ వ్యాక్సిన్ డ్రైవ్ కు మంచి స్పందన వస్తుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ రాధా, పి. హెచ్.సి సిబ్బంది పార్టీ నాయకులు, కాల్ మీ హాస్టల్ తదితరులు పాల్గొన్నారు.

# టూలేట్ బోర్డుకి 2 వేల రూపాయలు

**కూకట్పల్లి,నేటిధాత్రి:** ప్రజలు తమ ఇల్లు లోని గదులను దుకాణాలను అద్దెకు ఇవ్వడానికి బయట తమ ఇంటి గోడ పై అద్దెకు ఇవ్వబడును (టూలేట్) బోర్డును పెట్టడం సర్వసాధారణం. కానీ ఇప్పుడు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లోని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రకారం ఇది ఒక నేరం. టూలెట్ టూలెట్ బోర్డు పెట్టిన ఇంటి యజమానులకు జిహెచ్ఎంసి వాళ్లు బోర్డు కి రెండు వేల రూపాయల పన్ను విధించడం జరుగుతున్నది. ప్రజలు తమ ఇంటిని దుకాణాలు అద్దెకు ఇవ్వడానికి ఏవిధంగా చెప్పాలో జిహెచ్ఎంసి వాళ్లు చెప్పాలని కూకట్పల్లి బి - బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు కాంగ్రెస్ పార్టీ టికెట్పై మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్గా పోటీ చేసిన గోపి శెట్టి రాఘవేంద్ర అడగడం జరిగింది. జిహెచ్ఎంసి వారు ప్రజా సమస్యలపై పనిచేయకుండా ప్రజలతో ఏ విధంగా పనులు కట్టించాలి అనే విధంగా పని చేస్తుంది అని గోపిశెట్టి రాఘవేందర్ అన్నారు. జిహెచ్ఎంసి వపనితీరు చూస్తే నోటీస్ లో ఉన్న ఫోటోను 13 ఫిబ్రవరి 2021 తీశారు, మరి పన్ను చలానా జనరేట్ చేసింది మాత్రం నాలుగు నెలల తర్వాత 17 జూన్ 2021. మరి ఈ నోటీస్ ఇంటి యజమానికి అందింది రెండు నెలల తర్వాత 24 ఆగస్టు 2021 ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలపై వెంటనే




మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కెటి రామారావు జిహెచ్ఎంసి కమిషనర్ కమిషనర్ స్పందించాలని గోపిశెట్టి రాఘవేందర్ డిమాండ్ చేశారు.

# సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్

**కూకట్పల్లి, నేటిధాత్రి:** కెపి హెచ్బీ 114 డివిజన్ పరిధిలో ఉన్న పలు సమస్యలను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పరిశీలించారు. మూడవ ఫేసు ఎంఐజీ ఫ్లాట్స్ నివాసి తులు చైతన్య ఫుడ్ కోర్ట్ వెనుక వర్షపు నీళ్లు నిల్వ ఉండటం వల్ల దోమలు రకరకాల వాసనల తో ఇబ్బంది పడుతున్నామని ఇచ్చిన సమ స్య మీద కార్పొరేటర్ స్పందించి వెంటనే చైతన్య ఫుడ్ కోర్ట్ వెనక్కు అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులకు వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రమ్య గ్రౌండ్ వెనుక ఉన్న దోబీఘాట్లో బోరు చెడిపోయిందని కార్పొ రేటర్కి విన్నవించుకోగా వారు వెంటనే వచ్చి పరిశీలించి అధికారులకు వెంటనే బోరును పునర్నిర్మించాలని వారికి ఆదేశించారు. నాలుగో ఫేసు ఫస్ట్ బస్టాప్ లో మున్సిపల్ స్థలాలను పరిశీలించి అక్కడ అపరిశుభ్ర సమస్యలు లేకుండా మంచి



వాతావరణం కలిగేటటువంటి విధంగా చేయాలని అధికారులకు సూచించారునాలుగో ఫేసు సెకండ్ బస్టాండు 21టు 23 ఎం ఐ జి ఫ్లాట్స్ లో నివసించే స్థానికులు డ్రైనేజీ పొంగి పొర్లుతున్న దని స్ట్రీట్ లైట్ సరిగా వెలగటం లేదని రోడ్లు సరిగా లేవని కార్పొరేటర్కి విన్నవించుకోగా వారు వెంటనే పరిశీలించి అధికారులకు వాటిని వెంటనే పరిశీలించమని ఆదేశించారు. ఈ కార్యక్ర మములో జిహెచ్ఎంసి డి ఈ శ్రీదేవి, ఏఈ సాయి ప్రసాద్, ఎంటమాలజీ మహేందర్ రెడ్డి, ప్రతాప్, రాము, వెంకటరమణ, హరిబాబు, గఫూర్ పిడికిటి గోపాల్ చౌదరి, రాంబాబు నాయుడు సుబ్రహ్మణ్యం, వలవల నాయుడు వివిఎహ్మా పంతు లు, భవాని, రమాదేవి, రవి చంద్ర కళ, రాజేష్, హేమ, మస్తాన్, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి, సత్య, వెంకట లక్ష్మి, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నీటి సరఫరా బంద్

**కొనసాగుతున్న ఇన్ లెట్ పైప్ లైన్ మరమ్మత్తు పనులు**

**వరంగల్, నేటిధాత్రి:** మట్టేవాడ వాటర్ ట్యాంక్ కు సంబంధించిన పాత ఇన్ లెట్ పైప్ స్థానం లో కొత్త ఇన్ లెట్ పైప్ మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున వాటర్ ట్యాంక్ పరిధి లోని ప్రాంతాలైన రామన్న పేట,పాపయ్యపేట చమన్,ఎల్లం బజార్,పిన్నవారి స్ట్రీట్,సంతోష్ మాత కాలనీ,రాజీవ్ కాలనీ,ఓ.ఎస్.నగర్,రఘునాథ కాలనీ,రంగం పేట,పోతన నగర్ ఏరియాలలో నేడు(గురు వారం) నీటి సరఫరా ఉండదని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈ. ఈ. రాజయ్య ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటీసీ

**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ధోని టిఆర్ఎస్ గ్రామ సీనియర్ నాయ కులు కేంద్ర వాస్తవ్యుడు, టీఆర్ఏస్ పార్టీ సీనియర్ నాయకుడు అల్లం తిరుపతి నూతన గృహ ప్రవేశం వేడు కలలో చిట్యాల జడ్పిటిసి గొర్రె సాగర్ స్థానిక నాయకులతో కలిసి వెళ్లి దేవుడిని దర్శించుకుని, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో పియసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అరపెల్లి మల్లయ్య, సర్పంచ్ ఇరుకులపాటి పూర్ణచందర్ రావు,ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్,కో ఆప్షన్ సభ్యుడు రాజమహ్మద్,సీనియర్ నాయకుడు చింతల రమేష్,అల్లం రవీందర్,పెరమాండ్ల రవీందర్,కుమార్ పాల్గొన్నారు...

# అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నేటిధాత్రి:** ఒక బండి పోతే ఇంకో బండి పోవడానికి ఇరుకుగా ఉంది పాస్ కావడం లేదు ఇరువైపులా పొలాలు ఉండడం వలన ఎటూ పోలేని పరిస్థితి పలుమార్లు ఎంపీడీవో కి ఎం పి ఓ కి గ్రామ సెక్రెటరీ కి సర్పంచ్ కి ఎన్నో సార్లు చెప్పడం జరిగింది ఆయన పట్టించుకోవడం లేదు. సీసీ రోడ్డు పోసిన వెంటనే ఇరువైపుల మొరం పోస్తే రెండు బండ్లు ఈజీగా పాస్ అవుతుంది. ఎంపీడీవో ని సెక్రెటరీ ని మొరం గురించి అడుగుతే మొరం పోయరాదు. అని సమాధానం చెబుతున్నారు మరి ఎలా పోవడం ఈ సి సి రోడ్డు ఇరువైపులా మొరం పోయడానికి గ్రామ పంచాయతీలో పైసలు లేవా ఎందుకు జాప్యం జరుగుతుంది . సంబంధిత అధికారులు స్పందించి ఇరువైపుల మొహం పోయించగలరని ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోని ప్రజా



ప్రతినిధులు అధికారులు తక్షణమే పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని మండల తహసీల్దార్‌కి వినతి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి(ఇల్లంతకుంట),నేటిధాత్రి:** మండలం ఎస్ ఎఫ్ ఐ(భారత విద్యార్థి ఫెడరేషన్)ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి. పాఠశాలల మూసివేత విరమించుకోవాలి,విద్యాసంస్థలను ప్రారంభించి,కరోనా రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి,విద్యసంస్థల మరమ్మతులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐజిల్లా ఉపాధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ విద్య అనేది కుంటుపడుతుంది. రిషనేలైజేషన్ పేరుతో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని రాష్ట్రంలోని మూడు వేల ఎనిమిది వందల పాఠశాలలను మూసివేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఇది జరిగితే దాదాపు ఏడు వేల మంది ఉపాధ్యాయులు పరిస్థితి ప్రశ్నర్థకరంగా మారుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మూసివేత దిశగా ఉన్నాయన్నారు. కరోనా వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తూ వుంటే ప్రభుత్వం విద్యాసంస్థలను ప్రారంభించకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాలుగా చలో ప్రగతి భవన్ ముట్టడించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అంటూ జీవోలు జారీ చేసింది దీనినే ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంగా స్వాగతిస్తున్నాం. కానీ ఈరోజు విద్యాసంస్థలు ప్రారంభం అని చెప్పిన ప్రభుత్వం, ఆ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువుకోవడానికి కనీసం సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించకుండా, విద్యార్థులకు బోధించే అటువంటి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా, రానున్న రోజుల్లో కరోనా తీవ్రత పెరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెప్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కరోనా ను అరికట్టడానికి విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారో చెప్పడం లేదు. విద్యాసంస్థల ప్రారంభం కంటే ముందే విద్యాసంస్థల్లో కనీస సౌకర్యాలు కల్పించి, ప్రతి ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలలో ఒక వైద్య సిబ్బందిని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వీపర్ లను,స్కావెంజర్ లను నియమించి,అర్హులైన ప్రతి విద్యార్థికి వ్యాక్సిన్ అందించాలి. కరోనా సమయంలో దాదాపు రెండు సంవత్సరాలు మూతపడి ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు బడ్జెట్ విద్యా సంస్థలకు ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని, వాటిని ప్రారంభించేందుకు కరోనా బడ్జెట్ ను విడుదల చేయాలి. ఇది ఇలా ఉంటే మరోవైపు ప్రభుత్వం



విద్యార్థులు లేరనే సాకుతో గ్రామాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను మూసి వేసి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే దిశగా ఆలోచన ఉంది. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తున్నామని చెప్పే ప్రభుత్వం కనీసం విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయుల లేకుండా ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాలికొదిలేసింది. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,విద్యారంగంలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. లేనియెడల రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వంను హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సొల్లు సాయి,రడం సుమిత్,ప్రకాష్,ఎలుకపాల్గొన్నారు శ్రీను,సాయిరాం,వినిత్,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులను పరిశీలిస్తున్న ఎంపీవో సురేష్



**చెన్నారావుపేట -నేటిధాత్రి:** మండలంలోని జోజి పేట నారాయణ తండా గ్రామం ను మండల పంచాయతీ అధికారి గౌడ సురేష్ సందర్శించారు. బుధవారం గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల మురికి నీళ్లు వెళ్లడానికి అలాగే ప్రజలు నడవడానికి వీలుగా సైడ్ డ్రైనేజి పైపులను వేయించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి మరుగుదొడ్లు, మూత్రశాలల ను పరిశీలించారు. మరుగుదొడ్లు, మూత్రశాలల ను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంద్ర విజయ రాణి బాలజోజి, ఉపాధ్యాయులు వెంకటయ్య, అంగన్వాడి టీచర్ శౌరీలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కు పెళ్లిరోజు శుభాకాంక్షలు

మిర్యాలగూడ,నేటిధాత్రి:మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ నాగలక్ష్మి దంపతులకు పెళ్లి రోజును పురస్కరించుకొని వివిధ వార్డుల కౌన్సిలర్లు ,ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు . ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని,వారి హయాంలో మిర్యాలగూడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలనిఅభిలాషించారు. తిరునగరు నాగలక్ష్మి భార్గవ్ (టి ఎన్ బి) ఫౌండేషన్ ద్వారా వారు చేసే సేవా కార్య క్రమాల



ను కొనియాడారు. ఇరువురు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆడపిల్ల వివాహానికి ఆర్థిక సహాయం



**వీణవంక నేటిధాత్రి:** మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండి రాధా అశోక్ కుమార్తె రవళి శీను దంపతుల వివాహానికి హాజరై గ్రామ సర్పంచ్ పోతుల నరసయ్య 5016/ రూపాయలను అందజేశారు వారు సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో పైడిమల్ల శ్రీనివాస్,పోతుల సురేష్,చింతలరాజయ్య,సుధాకర్ పాల్గొన్నారు..

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.

**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999